కర్నూలు | నంద్యాల
వార్త
17 అక్టోబరు, 2022 సోమవారం పేజీలు 4

## అధికారుల నిర్లక్ష్యమా..
# కాంట్రాక్టర్ల నిర్లక్ష్యమా..!

**- రూ.1.20లక్షలు విలువ చేసే సిమెంటు వృధా..**

**చిప్పగిరి,అక్టోబరు 16,ప్రభాతవార్త**

మండల పరిధిలోని బెల్డోన గ్రామ సచివాలయం నిర్మాణానికి ప్రభుత్వం సరఫరా చేసిన సిమెంటు బస్తాలు గడ్డకట్టిపోయాయి. ఇది అధికారుల నిర్లక్ష్యమా..లేక కాంట్రాక్టర్ల నిర్లక్ష్యమో..తెలియదు కానీ..ప్రభుత్వానికి సుమారుగా రూ.1.20లక్షల నష్టం. ఈ కారణంగా ప్రభుత్వ ధనం వృధా అయింది. వివరాల్లోకి వెళితే బెల్డోన గ్రామ సచివాలయం నిర్మాణం కోసం 2021లో ప్రభుత్వం 300బస్తాల సిమెంటు పంపించింది. ఒక బస్తా రూ.400లు ప్రకారం దీని విలువ రూ.1లక్ష20వేలు అవుతుంది. ఈ సిమెంటు బస్తాలను కాంట్రాక్టర్ స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిల్వ ఉంచడం జరిగింది. సచివాలయ భవన నిర్మాణ పనులను కాంట్రాక్టర్ ఆలస్యం చేస్తుండడంతో సిమెంటు బస్తాలు కాస్త వర్షానికి గడ్డకట్టిపోయాయి. గడ్డకట్టిన సిమెంటు బస్తాలు పనికి రాకపోవడంతో గ్రామ సచివాలయం నుంచి వీటిని బయట పడేశారు. ప్రభుత్వ భవన నిర్మాణానికి కావాల్సిన సిమెంటు బస్తాలను ఒకేసారి పంపడం ద్వారా నిల్వ ఉండవని భవన నిర్మాణం అవసరం నిమిత్తం పంపితే బాగుంటుందని కాంట్రాక్టర్లు మరియు ప్రజలు తెలుపుతున్నారు. భవన నిర్మాణం చేసే సమయంలో అవసరం ఉన్నంత మేరకు సిమెంటును కొనుగోలు చేసే పరిస్థితులను కాంట్రాక్టర్లకు కల్పిస్తే ఇలాంటి పరిస్థితులు ఎదురుకావని వారంటున్నారు. ఇలాంటి పరిస్థితి ఒక్క బెల్డోన సచివాలయంలోనే కాదని అన్ని గ్రామాల భవనాల నిర్మాణంలోనూ నాడు-నేడు పనుల్లో కూడ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈ పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. ఒక భవనాన్ని నిర్మించుకునేందుకు టెండర్లు వేసిన వారే సిమెంటు కొనుగోలు చేసే విధంగా జీఓలను మారిస్తే బాగుంటుందని అభిప్రాయపడుతున్నారు. ఇలా ప్రభుత్వం ప్రజాధనాన్ని వృధా చేయకుండ సక్రమంగా వినియోగించుకోవాలని ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.



## మెడికల్ కాలేజీలో ప్రపంచ అనస్థీషియా దినోత్సవ వేడుకలు..

**కర్నూలు క్రైమ్, అక్టోబర్16, ప్రభాతవార్త :**

కర్నూలు మెడికల్ కాలేజీ మెడికల్ ఎడ్యుకేషన్ యూనిట్‌లో ప్రపంచ అనస్థీషియా దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అడిషనల్ డిఎంఈ సూపరింటెండెంట్ డాక్టర్ నరేంద్రనాథ్ రెడ్డి హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ కర్నూలు మెడికల్ కాలేజీ నందు మెడికల్ ఎడ్యుకేషన్ యూనిట్‌లో ప్రపంచ అనస్థీషియా దినోత్సవ వేడుకలు ప్రతి సంవత్సరం అక్టోబర్16న నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనస్థీషియా (మత్తు మందు) ఇచ్చి శస్త్రచికిత్స చేసిన రోజుకు అక్టోబర్ ప్రపంచ అనస్థీయా డేగా పురస్కరించుకొని 16న గుర్తుగా జరుపుకోనున్నట్లు తెలిపారు. ఆపరేషన్‌కి మందు నొప్పి లేకుండా సర్జరీ చేయడానికి అనస్థీయా వైద్యులు కీలక పాత్ర అని తెలిపారు. ప్రపంచ అనస్థీషియా దినోత్సవ వేడకలు పురస్కరించుకొని వైద్యులకు మరోకసారి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనస్థీషియా డిపార్ట్మెంట్



హెంచఒడి డాక్టర్ విశాల గ్రైనిక్ డిపార్ట్మెంట్ హెచ్ఓడి వెంకటరమణ ప్లాస్టిక్ సర్జరీ హెచ్ఓడి డాక్టర్ మంజుల బాయ్ వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటనను పరిశీలించిన అధికారులు





రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి సోమవారం ఆళ్లగడ్డలో రైతుభరోసా రెండవ విడత కార్యక్రమాన్ని హాజరవుతున్న సందర్భంగా రాష్ట్రస్థాయి అధికారులు, జిల్లాస్థాయి అధికారులు ముమ్మరంగా పర్యటన ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు. ఆళ్లగడ్డలో ఎద్దుల పాపమ్మ జూనియర్ కళాశాల యందు బహిరంగసభకు ఏర్పాట్లను చేస్తున్నారు. ముఖ్యమంత్రి రాకకోసం రోడ్లకిరువైపుల బారికేడ్లను ఏర్పాటు చేశారు. అడుగడుగునా బందోబస్తులు ఏర్పాటు చేశారు. హెలిప్యాడ్ నుంచి సభాస్థలి వరకు పోలీసులను అధికసంఖ్యలో నియమిస్తున్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనర్ హరికిరణ్, జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్, ఎస్పీ రఘువీర్‌రెడ్డి, ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే బిజేంద్రనాథ్‌రెడ్డి ఏర్పాట్లలో ఎలాంటి అవకతవకలు జరగకుండా పర్యవేక్షణ చేస్తున్నారు. ప్రజలు కూర్చోవడానికి వర్షం వచ్చిన తడవకుండా ఉండడానికి ఏర్పాట్లను చేశారు. సభాస్థలి వద్ద సిఎం రాకకోసం ప్రత్యేక ఏర్పాట్లను ప్రజలు గ్యాలరీని అందంగా రంగులతో తీర్చిదిద్దారు. ప్రజల తాగునీటి కోసం వైద్యసాకర్యం కోసం ప్రత్యేకమైన ఏర్పాట్లను అదికారులు చేశారు. సభను విజయవంతం చేసేందుకు జిల్లాలోని ప్రముఖులు సమాలోచనలు చేస్తున్నారు.

నంద్యాల, ప్రభాతవార్తః







## దోశ ఇవ్వలేదని..
## కాక హోటల్ నడుపుతున్న వ్యక్తిని..
# స్టేషన్‌కి పట్టుకెళ్లిన పోలీసులు..!

**సామాన్యుడికి సమస్య ఎదురైనప్పుడు అండగా,అడ్డుగా నిలబడవలసిన పోలీసులే కటకటాల వైపు సామాన్యుడిని లాక్కోనివెలుతుంటే..ఇక సామాన్యుడి గోడు ఏ గోడకు చెప్పుకోవాలి. ఫ్రెండ్లీ పోలీస్‌కు నిలువెత్తు నిదర్శనంగా ఉన్న జిల్లా బాస్‌ను చూసైనా ఆదోని పోలీసులు మారరా..? మాటలు గోడలకు మాత్రమే పరిమితమా..?సామాన్యుల పట్ల ఫ్రెండ్లీ పోలీస్‌ల్లా ఉండవలసిన ఖాకీలు ఫైర్ పోలీస్‌ల్లా విజృంభించి సామాన్యుడిపై పడి నానా బూతులు మాట్లాడి స్టేషన్‌కి లాక్కెలితే భయంతో గజగజవనికి సర్ మీరు ఏది చెబితే అదే రైటు అనవలసిందేనా..?**

ఆదోని నియోజకవర్గంలో విధులు నిర్వహిస్తున్న కొందరి రక్షకభటుల తీరు రోజురోజుకు ఈ మద్య చర్చనీయాంశంగా మారింది. విధి నిర్వహణలో వాల్లు చేసే చేష్టలు ఈ మద్య పరాకాష్టకు చేరి వారు చేసే వకృత చేష్టలకు సొంత శాఖలోనే విషయం తెలిసిన వారు సిగ్గుపడాలో.. లేక భాదితులను చూసి భాదపడాలో.. తెలియలేని పరిస్థితిలో ఉన్నారు. కొన్ని రోజుల క్రితం అర్థరాత్రి హైదరాబాద్ నుండి రైలు దిగి భీమాస్ కూడలి వైపు నడుచుకుంటూ ఓ విద్యార్థి వస్తుంటే ఎవరు నువ్వు అని ఆపిన పోలీసులకు టిక్కెట్టు చూపించినా.. సర్టిఫికేట్లు చూపించినా.. రాత్రంతా స్టేషన్‌లో పెట్టుకున్న రక్షకభటులు అదేరోజు రాత్రి 3గంటల సమయంలో ఇద్దరు మద్యం తాగిన మత్తులో ఉన్న వారిని పట్టుకుని వచ్చి రాత్రంతా వాళ్ల మైకంలో రగడచేస్తుంటే వారికి సంబంధించిన పెద్దవారు వచ్చేసరికి మరి పైసలకో..? లేక పలుకుబడికో..?సూర్యుడు రాకముందే స్టేషన్ గుమ్మం దాటించేసిన ఘనత కూడ మన రక్షకభటులదే.. (రెండ్రోజుల క్రితం ఓ ట్రాఫిక్ ఎస్ఐ ద్విచక్ర వాహనదారుడితో చలానాలు కట్టించే విషయంలో విధులు నిర్వహిస్తున్న ఆదోని నియోజకవర్గాన్నే తిడుతూ నేను దేశాలు తిరిగొచ్చాను.. ఇది పుట్టుగోషుల..ఆదోని అంటూ ఇంకా పత్రికభాషలో చెప్పలేని నానా బూతులు మాట్లాడి సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతూ నెట్టింట వైరల్ అవుతున్నా ఇలాంటి సంఘటనలు మరువకముందే) ఆదోని పట్టణంలో ఓ పోలీస్ స్టేషనన్ పరిధిలో మరో వింత సంఘటనకు మరో సామాన్యుడు బలవ్వడం జరిగింది.

• వివరాలు 2లో

## శ్రీశైలం రిజర్వయర్ నుండి..
# కొనసాగుతున్న నీటివిడుదల

**శ్రీశైలంప్రాజెక్టు,అక్టోబర్16,ప్రభాతవార్త :**

శ్రీశైలం రిజర్వయర్ నుండి నీటివిడుదల కొనసాగుతుంది.వరద ప్రవాహం కొద్దిమేరకు సమ్మతి పడడంతో ఒక్కగేటును మాత్రమే మూసివేసి 9 రెడియల్ క్రస్ట్‌గేట్లను 10 అడుగుల ఎత్తుమేరకు తేరచి ఒక్క స్పిల్‌వే గుండా మాత్రమే 2,49,786 క్యూసెక్కుల నీటిని విడుదల సాగర్‌కు జరుగుతుంది.కాగా శ్రీశైలంకు ఎగువన ఉన్నా జూరాల స్పిల్ వే నుండి 1,25,116 క్యూసెక్కుల నీరు, విద్యుత్ ఉత్పత్తి ద్వారా 30,285క్యూసెక్కుల నీరు,సుంకేసుల నుండి 66,752 క్యూసెక్కుల నీరు,హంద్రీ నుండ 117 క్యూసెక్కుల నీరు మొత్తం 2,22,270 క్యూసెక్కుల నీటి ప్రవాహం వచ్చి చేరుకుంది.కాగా వచ్చిచేరుతున్న ఇన్‌ఫ్లోను దృష్టిలో ఉంచుకోని రెండు విధ్యుత్ కేంద్రాల నుండి ఉత్పత్తి అనంతరం 62,452 క్యూసెక్కుల నీటిని,స్పిల్‌వే గుండా 2,49,786 క్యూసెక్కుల నీరు మొత్తం 3,12,238 క్యూసెక్కుల నీరు డ్యాం నుండి దిగువకు విడుదల కొనసాగుతుంది.కాగా శ్రీశైలం పూర్తి స్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా డ్యాం నీటినిల్వ సామర్థ్యం 215.807 టియంసిలుగా ఉంటుంది.ఈక్రమంలోనే శ్రీశైలం రిజర్వయర్‌కు ఆదివారం సాయంత్రం 6 గంటల సమయానికి నీటిమట్టం 884.30 అడుగులుగా ఉండగా నీటినిల్వ సామర్థ్యం 211.4759 టియంసిలుగా నమోదు అయింది.అదే విధంగా వచ్చిచేరుతున్న వరద నీటి ప్రవాహంతో తెలంగాణా,ఆంధ్ర రెండు విధ్యుత్ కేంద్రాల్లో ఉత ్పత్తి ముమ్మరంగా కొనసాగుతుంది.



# కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం..!



- రాహుల్‌గాంధీ చేపడతున్న భారత్ జోడో యాత్రను జయప్రదం చేయండి
- రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తులసిరెడ్డి

**ఆలూరు,అక్టోబరు 16,ప్రభాతవార్త :**

కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని ఏపి రాష్ట్ర వరి ్కంగ్ ప్రెసిడెంట్ తులసిరెడ్డి,రాష్ట్ర అధ్యక్షులు శైలజానాథ్‌లు అన్నారు. ఆదివారం ఆలూరు పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో వర్కింగ్ ప్రెసిడెంట్ తులసిరెడ్డి,మాజీ మంత్రి శైలజానాథ్‌లు మాట్లాడుతూ జాతీయ నాయకులు రాహుల్‌గాంధీ చేపడుతున్న భారత్ జోడో యాత్రకు తమిళనాడు, కేరళ,కర్ణాటక రాష్ట్రాల్లో విశేష ఆదరణ లభించిందన్నారు. దీనిని చూసి ఓర్వలేక బిజెపి,ఆర్‌ఎస్‌ఎస్‌లు ముక్కుపై వేలేసుకున్నాయన్నారు. రాష్ట్ర విభజన తర్వాత బిజెపి ప్రభుత్వం ఏపికి విభజన చట్టంలోని అంశాలు, ప్రత్యేక హోదా ఇవ్వకుండ ఏపి తీవ్ర అన్యాయం చేశారన్నారు. బిజెపి రాజ్యాంగాన్ని బలహీన పరిచి స్వార్థ ప్రయోజనాల కోసం పాలన సాగిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. భారత్‌కు బిన్నత్వంలో ఏకత్వం బలమని ఇప్పుడు బిజెపి దానిని విచ్ఛిన్నం చేస్తుందని విమర్శించారు. భారత్ జోడో యాత్ర ప్రారంభమై నెల కూడా పూర్తి కాకుండానే బిజెపి,ఆర్‌ఎస్‌ఎస్‌లు యాత్ర గురించి భయపడుతున్నాయన్నారు. దేశంలో నిరుద్యోగం,పేదరికం పెరుగుతుందని రాజ్యాంగ ఉల ంఘన జరుగుతుందన్నారు. ఏపిలో ఐదురోజుల పాటు 85కి.మీల పాదయాత్ర సాగుతుందన్నారు. 3570కి.మీలు రాహుల్ గాంధీ పాదయాత్ర చేస్తారని ఆర్థిక అసమాన పెరగడం,కుల,మత, భాషా, సామాజిక విభజన,రాజకీయ కేంద్రీకృతం వీటికి వ్యతిరేకంగా భారత్ జోడోయాత్ర కొనసాగు తుందన్నారు. కాంగ్రెస్‌కు ఈ భారత్ జోడోయాత్ర సంజీవని లాంటిదని పార్టీకి ప్రజలు పెద్దఎత్తున ఆదరణ చూపుతున్నారన్నారు. టిఆర్ఎస్ బిఆర్ఎస్ కాదని టిఆర్ఎస్‌కు విఆర్ఎస్ తప్పదంటూ కెసిఆర్‌కు చురకలంటించారు. ఈ యాత్రకు ప్రజలు పూర్తిస్థాయిలో మద్దతు తెలిపి రాహుల్‌గాంధీకి అపూర్వమైన స్వాగతం పలికేందుకు ప్రజలు పెద్దసంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. బిజెపి మాయలు,మోసాలతో ప్రజలు విసుగు చెందారన్నారు. బిజెపి హయాంలో జిడిపి అంటే జి అంటే గ్యాస్,డి డీజిల్,పి పెట్రోల్ ధరలు ఆకాశానికి పెంచి సామాన్య ప్రజల నడ్డివిరుస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరకు పార్లమెంట్ ఇంచార్జ్ శాంతకుమారి,నందా ్యల పార్లమెంట్ జిల్లా కాంగ్రెస్ కమిటీ నాయకులు లక్ష్మీనర సింహయాదవ్,కర్నూలు జిల్లా పార్లమెంట్ నాయకులు చిప్పగిరి లక్ష్మీనారాయణ,శ్రీకాకుళం జిల్లా అధ్యక్షురాలు సత్యవతి,అమర్‌జంగ్ బేగం,తంతియా కుమారి,భానుమూర్తి యాదవ్,అనకా పల్లి ఇంచార్జ్ లక్ష్మీనారాయణ, కోటేశ్వరరావు,అంబాటి క్రిష్ణ,రాధాకృష్ణ, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# అదనపు గదుల నిర్మాణానికి భూమిపూజ చేసిన ఎంఎల్‌ఏ..

: నాడు-నేడులో భాగంగా రూ.2.10 కోట్లు మంజూరు
: ఎంఎల్ఏ వై.బాలనాగిరెడ్డి

**మంత్రాలయం,అక్టోబర్ 16,ప్రభాతవార్త:**

నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ప్రభుత్వం నూతనంగా మంజూరుచేసిన అదనపు గదుల నిర్మాణానికి వైసిపి జిల్లా అధ్యక్షులు, ఎంఎల్ఏ వై.బాలనాగిరెడ్డి వైసిపి సీనియర్ నాయకులు వై.సీతారామిరెడ్డితో కలిసి ఆదివారం భూమిపూజ చేశారు.ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్య,వైద్యానికి పెద్దపీట వేసినట్లు పేర్కొన్నారు.ఇందులో భాగంగా గతంలో ఇదే పాఠశాలకు 24 అదనపు గదుల నిర్మాణానికి సుమారు రూ.3 కోట్లను మంజూరు చేయగా ప్రస్తుతం ఇదే పాఠశాలకు మరో 18 గదుల అదనపు గదుల నిర్మాణానికి రూ.2.10 కోట్లను మంజూరు చేసినట్లు తెలిపారు.కాబట్టి త్వరితగతిన పాఠశాల అదనపు గదుల నిర్మాణాలను పూర్తి చేయాలని కాంట్రాక్టర్ మల్లికార్జునను ఎంఎల్ఏ ఆదేశించారు. ఇందుకు సహకరించిన శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ భీంరెడ్డి,విశ్వనాథ్‌రెడ్డి,సిఐ భాస్కర్,ఎస్ఐ వేణుగోపాల్‌రాజు,మండల విద్యాధికారి మొయినుద్దీన్,మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ భీమయ్య,విద్యాకమిటీ ఛైర్మెన్ సబ్‌జల్లి,వైస్ ఎంపిపి రాఘవేంద్ర, ఉప సర్పంచ్ పరమేష్, ప్రధానోపాధ్యాయులు హంపయ్య తదితరులు పాల్గొన్నారు.



# నిబంధనలు పాటించి ప్రమాదాలు నియంత్రించండి : జిల్లా ఎస్పీ

: ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై చర్యలు తప్పవు....
: జాతీయ రహదారులపై రాంగ్ రూట్ లలో వెళ్ళరాదు....
: పోలీసుల సూచనలు పాటిస్తూ గమ్యాలకు క్షేమంగా చేరాలి...



**కర్నూలు క్రైమ్,అక్టోబర్,16,ప్రభాతవార్త :** రోడ్డు భద్రత పై ప్రజలకు అవగాహన చేసేలా చర్యలు చేపట్టాలని జరిమానాల కంటే అవగాహన కల్పించడం ముఖ్యమని జిల్లా పోలీసు యంత్రాంగం సమిష్టిగా కృషి చేసి రోడ్డు ప్రమాదాలను నియంత్రించాలని జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ తెలిపారు.వివరాలు గత వారం రోజులుగా అక్టోబర్ 09 నుండి 15 వరకు తేది వరకు జిల్లా వ్యాప్తంగా పోలీసులు చేపట్టిన స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారి పై పోలీసులు తీసుకున్న చర్యలు వివరాలను ఆదివారం విడుదల చేశారు.వాహనాలు నడిపేటప్పుడు డ్రైవింగ్ లైసెన్సులు లేని వారిపై 307 కేసులు.హెల్మెట్ ధరించకుండా ద్విచక్ర వాహనాలు నడిపిన చోదకులపై 1826 కేసులు ఒన్‌వే లో రాంగ్ రూట్ వెళ్ళిన వారిపై 253 కేసులు.మొబైల్ మాట్లాడుతూ వాహనం నడిపిన వారిపై 95 కేసులు.ఏలాంటి రికార్డులు పత్రాలు లేకుండా వాహనాలు నడిపిన వారి పై 1644 కేసులు.సీటు బెల్టు ధరించకుండా వెళ్తున్న కారు జీవులు తదితర వాహన చోదకుల పై 71 కేసులు.అతివేగంతో వెళ్లి న వాహనాల పై మోటారు వాహనాల చట్టం కింద 766 కేసులు.త్రిబుల్ రైడింగ్ పై 134 మంది కేసులు.రాంగ్ పార్కింగ్ చేసిన ద్విచక్రవాహానాల పై 333 కేసులు.రాంగ్ పార్కింగ్ చేసిన త్రీవీలర్ మరియు ఫోర్ వీలర్ వాహనాల పై 455 కేసులు. డ్రంకన్ డ్రైవ్ 14 కేసులు నంబర్ ప్లేట్ లేని వాహనాల పై 115 కేసులు.మొత్తం 5 లక్షల 69వేల ఈ-చలనాల పెడింగ్‌లో ఉన్నాయని ఈ వారంలో 14,611 ఈ చలనాలను రూ.38 లక్షల 32వేల రికవరీ చేశామన్నారు.జిల్లా మొత్తంలో 34 బ్లాక్ స్పాట్స్ ను గుర్తించామన్నారు. ఆటో డ్రైవర్లకు ప్రజలకు రోడ్డు భద్రత పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు స్టాప్ వాష్ అండ్ గో కార్యక్రమాలు నిర్వహించామన్నారు.జిల్లాలో రోడ్డు ప్రమాదాలు జరిగినా రహదారులపై ఇబ్బందికరంగా వాహనాలు నిలిపినా వెంటనే డయల్ 100కు సమాచారం చేరవేయాలని జిల్లా ప్రజలు పోలీసులకు సహకరించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.పోలీసు అధికారులకు పలు అదేశాలను జారీ చేశారు.జిల్లాలో గుర్తించిన బ్లాక్ స్పాట్స్ స్పీడ్ బ్రేకర్లు సూచించేలా వంద మీటర్ల దూరం నుండే హెచ్చరికలు బోర్డులు ఉండాలన్నారు.జాతీయ రహదారుల పై స్పీడ్ గన్స్ తో వేగ నియంత్రణకు కృషి చేయాలన్నారు.డ్రంకన్ అండ్‌డ్రైవ్ మైనర్ డ్రైవింగ్ లపై ప్రధానంగా దృష్టి సారించాలన్నారు. వీటితో పాటు హెల్మెట్ సీటు బెల్టు ధరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. మధ్యం సేవించి వాహనాలు నడపకుండా ఉండేలా ఫోన్లో మాట్లాడుతూ డ్రైవ్ చేయకుండా పరిమితికి మంచి ప్రయాణికులు వాహనాల్లో వెళ్ళకుండా పలు జాగ్రత్తలు చేపడితే దాదాపు రోడ్డు ప్రమాదాలను నియంత్రించవచ్చన్నారు. వాహనదారులు ట్రాఫిక్ పోలీసుల నిబంధనలు సూచనలు పాటిస్తూ ఇతరులకు ఇబ్బందులు కలిగించకుండా గమ్యాలకు క్షేమంగా చేరాలని ప్రాణనష్టం జరగకుండా తమ ప్రాణాలను రక్షించుకోవాలని ప్రజలకు జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ విజ్ఞప్తి చేశారు.

# దోశ ఇవ్వలేదని కాక హోటల్ నడుపుతున్న వ్యక్తిని..స్టేషన్‌కి పట్టుకెళ్లిన పోలీసులు..!

(మొదటి పేజీ తరువాయి)

ఆదివారం ఉదయం 10గంటల సమయంలో రోడ్డుపక్కన ఓ కాక హోటల్‌లో పోలీస్ డ్రస్సు లోనే దోశ తినడానికి వెళ్లిన ఓ పోలీస్ టిఫిన్ చేస్తూ మరికొన్ని దోశలు పార్సల్ కట్టమని చెప్పారు. అప్పటికే కొంతమంది అల్పాహారం చేయడానికి వచ్చిన కస్టమర్లతో బిజీగా ఉన్న కాక హోటల్ యజమాని మీరు టిఫిన్ చేసిన చేయండి సర్ ఆలోపు కడతానని చెప్పారు. ఈలోగా టిఫిన్ చేసిన పోలీస్ ఐదు నిమిషాలు ఓపికలేక ఇంకా కట్టలేదా ఏం పోలీస్ అంటే భయం,భక్తి లేదా నీకు అంటూ దుర్భాషలాడాడు. సర్ సర్ ఐపోయింది..5ని॥లు అంటున్నా ఆవేశంలో ఊగిపోతూ స్టేషన్‌కి వెళ్లి మరో కానిస్టేబుల్‌ను పిలుచుకుని వచ్చి స్టేషన్‌కి రా నిన్ను సార్ పిలుపుస్తున్నాడంటూ బెదిరించారు. సర్ మేమేం చేశామని అంటున్నా అవన్నీ మాటలాడకు మీకు చాలా ఎక్కువైంది,బలిసిందంటూ హోటల్ యజమాని త్వరగా రాకపోతే కొడుకుని స్టేషన్‌కి లాక్కోనివెలుతున్న పోలీసులను చూసి అక్కడ అల్పాహారం చేయడానికి వచ్చిన వారందరు ఇదెక్కడి విడ్డూరమంటూ ముక్కున వేలేసుకున్నారు. కొడుకును పోలీసులు పట్టుకెల్లేసరికి దిక్కుతోచని స్థితిలో తండ్రి హోటల్‌లో ఉన్న తన భార్యకు చెప్పి అక్కడి నుండి పరుగుపరుగున పంచతో స్టేషన్ వైపు పరుగెత్తాడు. సుమారు 10.30కు స్టేషన్‌కి పట్టుకుపోయిన పోలీసులు స్టేషన్‌లో ఉన్న భాదితుడిని భయపెడుతూ,నానా బూతులు తిడుతూ ఏం రోడ్డుపైన బ్రతకాలనుకుంటు న్నావా..? లేదా..?జాగ్రత్త పోలీసులంటే ఎవరనుకున్నావు..? ఏమనుకున్నావు..? తోలుతీ స్తామంటూ భయబ్రాంతికి గురిచేసిన సంఘటన చోటుచేసుకుంది. విషయం తెలుసుకున్న ప్రభాతవార్త సంబంధిత స్టేషన్‌కి వెళ్లి ఏం జరిగింది అని ఆరాతీయగా అదేంలేదు చిన్న పెట్టి కేసు అన్నారు. భయబ్రాంతికి గురిచేసిన సంఘటన చోటుచేసుకుంది. విషయం తెలుసుకున్న ప్రభాతవార్త సంబంధిత స్టేషన్‌కి వెళ్లి ఏం జరిగింది అని ఆరాతీయగా అదేంలేదు చిన్న పెట్టి కేసు అన్నారు. (ఎందుకు పట్టుకొచ్చారు ఏం జరిగింది తెలియజేయండంటే)?ఓ కానిస్టేబుల్ జరిగిందంతా చెబుతుంటే మరో పైస్థాయి అధికారి ఆ కానిస్టేబుల్‌ను మందలించి అతనికేం తెలీదు విషయం నే చెపుతా వినుకో అంటూ ఓ పిట్టకథ చెబుతూ ఈ రోడ్డులో ఉన్న కాక హోటల్ వలన ట్రాఫిక్ అంతరాయం కలుగుతుంది. అందరూ రోడ్డుపక్కనే బైఠాయిస్తూ అల్పాహారం తింటున్నారు అందుకే మందలించడానికి తీసుకొచ్చామని చెప్పారు. ఇదేం విడ్డూరమని ప్రశ్నిస్తే అదేంలేదు లేండి అంటూ 12:30పైన పెట్టికేసు పెట్టి భాదితుడిని వదిలేశారు. బయటపడిన బాధితులు తలబాదుకుంటూ మమ్మల్ని స్టేషన్‌కి పట్టుకొచ్చింది దోశ త్వరగా ఇవ్వలేదని కానీ ఇక్కడ వచ్చిన వారందరికి చెప్పేది మాత్రం ట్రాఫిక్ అంతరాయం అంటున్నారు. అంత ట్రాఫిక్‌పై నిబద్ధత ఉన్న అధికారులు పట్టణ ప్రధాన రోడ్లలో పెద్దపెద్ద హోటళ్లను,మాళ్లను,పట్టణ నడిబొడ్డున ప్రధాన కూడళ్లలో రోడ్డుకు అడ్డంగా వ్యాపారాలు చేస్తున్న వాళ్లను వదిలి ఊరి బయట రోడ్డు పక్కన కాక హోటల్ నడుపుతున్న మాపై పడి కాకమ్మ కబుర్లు చెబుతుండడం చూసి భాదితులు భాదాతప్త హృదయంతో విలపిస్తూ నెత్తి,నోరు బాదుకుంటూ స్టేషన్ నుండి వెళ్లిపోయారు. రక్షకభటులు పట్టుకునే వారిని పట్టుకోకుండ కొందరు సామాన్యులపై జులుం ప్రదర్శిస్తున్న తీరుతో పోలీసుల చేష్టలతో రోజురోజుకు బలవుతూ మిన్నకుండిపోతున్న అమాయకులను చూస్తున్న స్థానికులు ఇప్పటికైనా సంబంధిత డివిజన్ అధికారులు,జిల్లా అధికారులు ఇలాంటి కొందరి రక్షకభటుల వలన మొత్తం శాఖకే మాయని మచ్చలు తెస్తున్న వారికి సరైన కౌన్సిలింగ్ ఇచ్చి వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. లేకపోతే భవిష్యత్తులో పోలీస్ అంటేనే సామాన్యులు ఆమడదూరం పారిపోయే పరిస్థితి రాకపోవడంలో సందేహం లేకపోలేదని మరికొందరు పోలీసుల తీరుపై పెదవి విరుస్తున్నారు. ఈ విషయం గురించి ఎస్ఐ మాట్లాడుతూ ఈ రోడ్డుపక్కన వ్యాపారాలు నడుపుతూ ట్రాఫిక్ అంతరాయం కలుగుతున్నందున అప్పుడప్పుడు ఇలా కొందరిపై పిట్టి కేసులు పెడుతుంటాం అందులో భాగంగానే అతని కాక హోటల్‌కి వచ్చే వాహనాలు అన్ని రోడ్డులో పార్కింగ్ చేసి అల్పాహారం చేస్తున్నారు. ఆ రోడ్డులో ట్రాఫిక్ అంతరాయం కలుగుతున్నందున స్టేషన్‌కి పిలుచుకుని వచ్చి కౌన్సిలింగ్ ఇచ్చి పిట్టి కేసు పెట్టి వదిలేశామని అన్నారు.

## సర్పంచులు ఎవరు కరెంట్ బిల్లులు చెల్లించవద్దు

**- జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు**



**బేతంచెర్ల, అక్టోబర్16,ప్రభాతవార్త:** రాష్ట్రంలో సర్పంచులకు నిధులు,విధులు ఇవ్వకుండా 14,15ఆర్థిక సంఘాల నిధులు పీడీ ఖాతాకు జమ చేసుకున్న ప్రభుత్వం అక్టోబర్ 14వ తేదిన కరెంట్ బిల్లులు సర్పంచులు చెల్లించాలని ఇచ్చిన మెమోను ఉపసంహరించునేంతవరకు సర్పంచులు ఎవరు గ్రామ పంచాయతీల కరెంట్ బిల్లులు కట్టవద్దని నంద్యాల జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు కె.శ్రీనివాసులు యాదవ్ ఆదివారం పిలుపునిచ్చారు.అంబాపురం పంచాయతీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని 12,918 గ్రామ పంచాయతీల్లో ప్రజలు తమ పై ఎంతో నమ్మకంతో సర్పంచులుగా గెలిపిస్తే ప్రభుత్వం గత సంవత్సరన్నర కాలంగా ఎలాంటి నిధులు ఇవ్వలేదని ఆయన అన్నారు.దీనికి తోడు కేంద్ర ప్రభుత్వం 14,15ఆర్థిక సంఘాల నిధులు రూ.7,669కోట్లను విడుదల చేస్తే రాష్ట్ర ప్రభుత్వం సొంత పథకాల కోసం పీడీ ఖాతాకు మళ్లించుకుందన్నారు.తాము ఎన్ని రకాలుగా నిరసనలు తెలిపినా ప్రభుత్వం పెడచెవిన పెట్టి ఇప్పుడు కరెంట్ బిల్లులు సర్పంచులే చెల్లించాలని చెప్పడం తగదన్నారు.అక్టోబర్ 14వ తేదిన విడుదల చేసిన మెమోను ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ మరియు రాష్ట్ర సర్పంచుల సంఘం తీవ్రంగా ఖండిస్తుందని ఆ మెమోను వెంటనే వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో ప్రభుత్వానికి తెలిసివచ్చేలాగా ప్రజాస్వామ్యబద్దంగా రాజకీయాలకు అతీతంగా ఉద్యమాన్ని ఉధృతం చేసేందుకు సర్పంచులు కదలిరావాలని ఆయన కోరారు.ఆయనతోపాటు ఆర్ బుక్కాపురం సర్పంచ్ నాగరాజు ఉన్నారు.

## టీడీపీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించండి

**-మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి**



**బనగానపల్లెరూరల్, అక్టోబర్16,ప్రభాతవార్త:** పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల శాసన మండలికి టీడీపీ అభ్యర్థిగా పోటీచేస్తున్న భూమిరెడ్డి రామ్‌గోపాల్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి కోరారు. బనగానపల్లె పట్టణంలోని స్థానిక జీఎంఆర్ ఫంక్షన్‌హాల్ నందు ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రామ్‌గోపాల్‌రెడ్డి పరిచయ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నంద్యాల జిల్లా టీడీపీ పార్టీ అధ్యక్షులు గౌరు వెంకటరెడ్డి,పశ్చిమ రాయలసీమ అభ్యర్థి భూమిరెడ్డి రామ్‌గోపాల్‌రెడ్డిలు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2019వ సంవత్సరం నాటికి డిగ్రీ,డిప్లొమాలలో ఉత్తీర్ణులైన పట్టభద్రులు నవంబర్ 7వ తేది నాటికి ఓటు నమోదు చేసుకోవాలని సూచించారు.పాత ఓటర్ల లిస్ట్ రద్దు చేసినట్లు తెలిపారు.ఫారం-18ని పూరించి వ్యవసాయాధికారి,ఎంఈవో,ఎంపిడివో గాని ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చని తెలిపారు.ప్రత్యేక హోదా కోసం మెడలు వంచుతామన్న జగన్‌మోహన్‌రెడ్డి కేసుల కోసం రాజీపడ్డారని మూడున్నర సంవత్సరాలలో ఏ ఒక్క ఖాళీ పోస్టులను భర్తీ చేయలేదని నిరుద్యోగ యువతను మోసం చేశారన్నారు.2024 ఎన్నికలకు రెఫరెండమ్‌గా తీసుకుని 2023 మార్చిలో జరిగే ఎమ్మెల్సీ ఎన్నికలు టీడీపీ అభ్యర్థి భూమిరెడ్డి రామ్‌గోపాల్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ హెడ్‌మాస్టర్ పక్కీరరెడ్డి,రిటైర్డ్ టీచర్ వెంకట్రామిరెడ్డి,మండల ప్రెసిడెంట్,నందవరం ఆలయ మాజీ చైర్మన్ పి.వి.కుమార్‌రెడ్డి,రాష్ట్ర ముస్లిం మైనార్టీ అధ్యక్షులు అత్తార్ జాహిద్ హుస్సేన్,పలుకూరు అంబాల రామకృష్ణారెడ్డి,కాట్రెడ్డి మల్లికార్జునరెడ్డి,మూల రామేశ్వరరెడ్డి,బొబ్బల గోపల్‌రెడ్డి,రాయలసీమ సలాం తదితరులు పాల్గొన్నారు.

## 'భారత్ జోడో పాదయాత్ర'ను విజయవంతం చేద్దాం

**; కాంగ్రెస్ నాయకులు**



**కౌతాళం, అక్టోబర్16, ప్రభాతవార్త ;** ఈనెల 20, 21వ తేదీల్లో మంత్రాలయం నియోజకవర్గంలో ఏఐసీసీ నాయకుడు రాహుల్‌గాంధీ చేపట్టిన 'భారత్ జోడో పాదయాత్ర' ప్రారంభం కానున్నదని, పాదయాత్రను జయప్రదం చేయాలని కాంగ్రెస్ పార్టీ మైనార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.జిలానీ ప్రజలను కోరారు. ఈ మేరకు ఆదివారం రాహుల్‌గాంధీ పాదయాత్రను విజయవంతం చేయాలని ప్రచార కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రజల హక్కులను కాలరాస్తూ దేశ ప్రజలపై బీజేపీ కేంద్ర ప్రభుత్వం మోయలేని పన్నుల భారాన్ని మోపిందన్నారు. అన్ని నిత్యావసర వస్తువుల ధరలను రెండింతలు పెంచి దేశ ప్రజలను బానిసలుగా మార్చాలని బీజేపీ కేంద్ర ప్రభుత్వం కుతంత్రాలు పన్నిందన్నారు. దేశ సంపదను సర్వనాశనం చేసేందుకు పూనుకున్న బీజేపీ కేంద్ర ప్రభుత్వాన్ని గద్దె దించాలన్నారు. రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్‌జోడో పాదయాత్రకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందన్నారు. వచ్చే 2024 ఎన్నికల్లో కాంగ్రెస్‌ను అధికారంలోకి తెచ్చేందుకు భారతదేశ ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఓంకార్‌స్వామి, నాగేష్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థులు ఆత్మీయ కలయిక

**- 46ఏళ్ల తర్వాత కలిసిన స్నేహబంధం**



**తుగ్గలి,అక్టోబరు 16,ప్రభాతవార్త :** ప్రతిఒక్కరి జీవితంలో గుర్తుండే తీపి జ్ఞాపకాలు చిన్నతనంలోనే ఉంటాయి. తాను చదువుకున్న రోజులు..చేసే అల్లరి..స్నేహితుల కోసం చేసే ఫైటింగ్..వారిలో కలిసి ఆడిన ఆటలు..చిన్న చిన్న గ్యాంగ్‌లు అవన్నీ మధురమైన క్షణాలు మళ్లీ అవన్నీ గుర్తు చేసుకుంటూ 46ఏళ్ల తర్వాత కలుసుకుని ఆనందంగా గడిపారు. మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు ఆ పాఠశాలలో 46ఏళ్ల తీపి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ స్థానిక జడ్‌పి పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయికను ఘనంగా నిర్వహించారు. 1976-77విద్యాసంవత్సరం నాటి పూర్వ విద్యార్థులు 46ఏళ్ల తర్వాత వారు చదువుకున్న పాఠశాలలో కలుసుకుని ఆనందంగా గడిపారు. అప్పట్లో వారికి విద్యాభోదన చేసిన గణిత ఉపాధ్యాయులను సాదరంగా ఆహ్వానించి నమస్కార వందనంతో సంస్కారం మేలవించి ఘనంగా సత్కరించి ఆశీర్వాదం తీసుకున్నారు. ఎన్నో ఏళ్ల తర్వాత ఒకరినొకరు కలుసుకుని మధుర జ్ఞాపకాలను తలచుకుంటూ సంతోషంగా గడిపారు. ఈ సందర్భంగా పూర్వపు విద్యార్థులు మాట్లాడుతూ తమలాంటి ఎంతోమంది విద్యార్థులకు విద్యాబుద్దులు నేర్పించి తీర్చిదిద్దిన గురువులను మరిచిపోకుండ వారిని గౌరవించి సన్మానించడం తమ భాద్యతగా భావించి సత్కరించడం జరిగిందన్నారు. తమ స్నేహితులు వివిధ రంగాల్లో మంచి హోదాలో ఉండడం కొందరు స్వయం ఉపాధిలో,మరికొందరు ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాల్లో,రాజకీయాల్లో,మరికొందరు ఉద్యోగాలు చేసి పదవి విరమణ చేసి ఉండడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు. గణిత ఉపాధ్యాయుడు కాశీంశెట్టి మాట్లాడుతూ 46సం॥ల తర్వాత తనను గుర్తు పెట్టుకుని తమ పూర్వపు విద్యార్థులు తనను ఆహ్వానించి సన్మానించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు వెంకటరెడ్డి,రామలింగయ్య, చెన్నంపల్లి గోవిందరాజులు,చెన్నయ్య,షేక్షావలి,సుధాకర్,కరెంటు రామచంద్ర,సుజాతమ్మ, కళావతి,ఈశ్వరమ్మ తదితరులున్నారు.

## వరద ముంపుతో దెబ్బతిన్న కాశిరెడ్డినాయన ఆశ్రమాన్ని పరిశీలించి వైసీపీ నేతలు

**- 10 ఎకరాల్లో దెబ్బతిన్న పంటలు**



**బనగానపల్లె, అక్టోబర్16,ప్రభాతవార్త:** ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా,దెబ్బతిన్న మంగంపేట సమీపంలోని కాశిరెడ్డినాయన ఆశ్రమాన్ని బనగానపల్లె వైసీపీ నేతలు కాటసాని ప్రసాదరెడ్డి,వైసీపీ అవుకు మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డిలు పరిశీలించారు.నియోజకవర్గంలోని అవుకు మండలం మంగంపేట సమీపంలోని సీతారామాపురంలో మహిమాన్వితమైన శ్రీ కాశిరెడ్డినాయన ఆశ్రమం ఇటీవలే కురిసిన భారీ వర్షాలకు ముంపునకు గురై తీవ్రస్థాయిలో నష్టం వాటిల్లింది.బనగానపల్లె నుండి మంగంపేట మీదుగా ఆశ్రమానికి వెళ్లేదారిలో వంతెనలు దెబ్బతినడంతో ఆశ్రమానికి రాకపోకలు నిలిచిపోయాయి.దీంతో అక్కడికి వెళ్లేందుకు సౌకర్యాలు లేకపోవడంతో శనివారం వరకు ఆశ్రమం నీటమునిగి తీవ్రంగా పంటనష్టం,ధాన్యం నష్టం జరిగిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.అయితే ఆదివారం కొంతవరకు రాకపోకలకు ఇబ్బంది తొలగడంతో విషయం తెలుసుకున్న బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సోదరులు సీనియర్ వైకాపా అధినేతలు కాటసాని ప్రసాదరెడ్డి,కాటసాని తిరుపాల్‌రెడ్డిలు హుటాహుటిన ఆశ్రమాన్ని సందర్శించి ఆశ్రమ నిర్వాహకుడు శ్రీ గణపతి స్వాములను కలిసి వివరాలను అడిగి తెలుసుకున్నారు.తాము ఈ విషయాన్ని బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి దృష్టికి తీసుకువెళ్లి ఆశ్రమంలో జరిగిన నష్టాన్ని వివరిస్తామని వారన్నారు.ప్రస్తుతం భారీ వర్షాల కారణంగా ఆశ్రమం సమీపంలోని చెక్‌డ్యామ్ తెగిపోవడంతోపాటు ఎగువ నుంచి నీటి ప్రవాహం దిగువకు వచ్చి ఆశ్రమం మొత్తం ఆరడుగుల నీటితో నిండిపోవడంతో ఆశ్రమవాసులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు.ముంపు కారణంగా ఆశ్రమానికి సంబంధించిన సుమారు పది ఎకరాల్లో వరిపంట దెబ్బతినిందని ఆశ్రమానికి భక్తులు అన్నదానం కోసం అందజేసిన సుమారు మూడు టన్నుల ధాన్యం తడిసిపోవడంతో సుమారు రూ.1.50లక్షలకు పైగా నష్టం వాటిల్లింది.ఇదిలా ఉండగా ఇంత పెద్దఎత్తున నీటి ప్రవాహం ఆశ్రమాన్ని ముంచెత్తడం గతంలో,ప్రస్తుతం కొంత పంటనష్టం అన్నదానం కోసం భక్తులు ఇచ్చిన ధాన్యం నష్టం,వ్యవసాయ మోటర్లు నీటమునిగాయని ఆశ్రమ నిర్వాహకులు గణపతి స్వామివారు తెలిపారు.ఈ కార్యక్రమంలో గంగుల శేఖర్‌రెడ్డి,గోపవరం గోపాల్‌రెడ్డి(నిచ్చెనమెట్ల), వేణుగోపాల్‌రెడ్డి, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డిని సన్మానించిన టీడీపీ పట్టణ ఉపాధ్యక్షులు



**బనగానపల్లెరూరల్,అక్టోబర్16,ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు నంద్యాల జిల్లా బనగానపల్లె పట్టణ టీడీపీ ఉపాధ్యక్షులుగా బొబ్బల దివాకర్‌రెడ్డిని నియమించినందుకుగాను బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పూలమాల, శాలువతో సత్కరించారు.ఈ సందర్భంగా బొబ్బల దివాకర్‌రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధిష్ఠానం నన్ను గుర్తించి నాకు ఇంతటి పదవిని అప్పగించినందుకు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి,రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు అచ్చెన్నాయుడికి,బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు,బీసీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## సూర్యగ్రహణం కారణంగా యాగంటి ఆలయం మూసివేత

**బనగానపల్లెరూరల్,అక్టోబర్16,ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి వారి ఆలయం ఈనెల 25 మంగళవారం సాయంత్రం 5.11గంటల నుండి 6.27గంటల వరకు గల సూర్యగ్రహణం కారణంగా ఉదయం 6.30గంటల నుండి సాయంత్రం 6.30గంటల వరకు ఆలయ తలుపులు మూసివేయనున్నట్లు కార్యనిర్వహణాధికారి చంద్రశేఖర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.ఈ మేరకు సాయంత్రం 6.30గంటలకు ఆలయ శుద్ధి అనంతరం యథావిధిగా భక్తులకు దర్శనానికి అనుమతిస్తామని ఆయన తెలిపారు.

## భూకబ్జాకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి

**- జడ్‌పిటిసి లింగప్ప**

**హాలహర్వి,అక్టోబరు 16,ప్రభాతవార్త :** భూకబ్జాకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని జడ్‌పిటిసి లింగప్ప అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని నిట్రవట్టి గ్రామంలో స.నం 83/బిలో గల భూమి 3ఎకరాల90సెంట్లు గలదని అలాగే పోరంబోకు భూమి స.నం 78/ఎజడ్ గల భూమి 10.80సెంట్లు గల భూమిలో 60సెంట్ల భూమిని భూకబ్జాకు పాల్పడ్డారన్నారు. కబ్జాకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. గతంలో ఉన్న తహశీల్దార్ సతీష్ నిట్రవట్టి గ్రామంలో భూమిని పరిశీలించి హద్దులను ఏర్పాటు చేశారని ఆ తహశీల్దార్ బదిలీ కావడంతో కరడి లక్ష్మన్న అనుచరులు కొత్త తహశీల్దార్‌ను కలిసి భూమి విషయాన్ని తెలిపి భూమిపై చలానా కట్టి మా భూమి మాకు వచ్చే విధంగా చూడాలని కోరారని కానీ ఆ భూమిని అధికారులు పరిశీలించి పేదప్రజలకు న్యాయం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## చెరువు కడకొమ్మును తొలగించడం న్యాయమా..?

**నందవరం, అక్టోబర్ 16, ప్రభాతవార్త:** రైతులకు సాగునీటి కోసం గత టిడిపి ప్రభుత్వం కోట్ల వ్యయంతో చెరువులను నిర్మిస్తే అధికార వైసీపీ ప్రభుత్వం కడకొమ్మును అడుగు ఎత్తును తొలగించడం న్యాయమా అని తెలుగుదేశం పార్టీ మాచారపు మాజీ సర్పంచ్ కాశిం వలి అన్నారు. విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి బివి మోహన్‌రెడ్డి హయాంతో గురురాఘవేంద్ర ఎత్తిపోతల పథకం కింద దాదాపు 9 చెరువులను నిర్మించడం జరిగిందన్నారు. అందులో ఒకటి చిలకలడోన గురురాఘవేంద్ర ప్రాజెక్టు మూడు గ్రామాలకు ఉపయోగపడేలా 350 ఎకరాల భూమిని ప్రభుత్వం ద్వారా సేకరించి అప్పటి మాజీ మంత్రి బివి రైతులకు సుమారుగా 4 వేల ఎకరాలకు సాగునీరు అందించాలనే ఉద్దేశ్యంతో చెరువు ఏర్పాటు చేశారు. గతంలో కంటే ఈ సంవత్సరం వర్షాలు బాగ కురువడంతో చెరువుకు జలకళ నిండుకుండలా ఉంటే 15 సంవత్సరాలు ఎటువంటి అరోపణలు లేకున్నటువంటి చెరువుకు కొత్తగా వచ్చిన ఇరిగేషన్ అధికారి ఎ ఇ శ్యాంబాబు చెరువు కడకొమ్మును కొందరి వ్యక్తులతో పగలగొట్టించడం విడ్డురంగా ఉందన్నారు. చెరువులను కాపాడే అధికారి ఇలా చేయడం ఎంతవరకు భవ్యమని అధికారిపై అవేదన వ్యక్తం చేశారు. అధికారులు తప్పుదోవలో నడుస్తుంటే అడ్డుకోవాల్సిన అధికార ప్రభుత్వం తమకు సంబంధం లేదన్నట్లుగా వ్యవహారించడం సిగ్గుగా లేదా అని అధికార ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. ఇప్పటికైనా ఇరిగేషన్ అధికారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ టిడిపి నాయకులు వెంకటరాముడు, ఎస్ బడేసాబ్, రంజాన్, ఖాదర్ దేశాయ్, మాజీ ఎంపిటిసి శ్రీనివాసులు,నరసింహారెడ్డి, అగోలి నాగేష్, చిన్న హనుమంతు, సోమన్న, మద్దిలేటి, తలారి దేవసహాయం చిన్నరాజు, యాకోబులు పాల్గొన్నారు.

## మాలమల్లేశ్వరుడికి విశేష పూజలు



**హొళగుంద,అక్టోబరు 16,ప్రభాతవార్త :** మండలంలోని నెరణికి,నెరణికి తాండ,కొత్తపేట గ్రామాల మధ్య ఎత్తైన కొండల్లో వెలసిన దేవరగట్టు శ్రీ మాలమల్లేశ్వర స్వామికి ఆదివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు గిరిస్వామి, మనోహర స్వామిలు మాలమల్లేశ్వర స్వామికి అభిషేకం,బండారు అర్చన, అమ్మవారికి కుంకుమార్చన,మహామంగళారతినిచ్చి ప్రత్యేక విశేష చేశారు. మహిళలు ప్రతిమెట్టుకు బండారు అంటిస్తూ గిరిపైకిఎక్కారు.విచ్చేసిన భక్తులకు ఆలయ కమిటీ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు, సభ్యుల ఆద్వర్యంలో అన్నదాన వసతి కల్పించారు. ఈ పూజల్లో పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## లేబర్‌కోడ్‌లను రద్దు చేయాలి




**ఆలూరు,అక్టోబరు 16,ప్రభాతవార్త :** కేంద్రంలోని బిజెపి కార్మికుల హక్కులను కాలరాసే లేబర్‌కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు పిఎస్ రాధాకృష్ణ అన్నారు. ఆదివారం పట్టణంలోని కామ్రేడ్ షధ్రక్ మాబున్ని ప్రాంగణంలో నాయకులు నాగరాజు అధ్యక్షతన సిఐటియు 6వ మండల మహాసభలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా సిఐటియు జిల్లా అధ్యక్షులు పిఎస్ రాధాకృష్ణ పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో రెండోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తూ కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తూ కార్మికుల హక్కుల కోసం పోరాటం చేయడానికి కూడా వీలులేకుండ ఉండడానికి 44కార్మిక చట్టాలను 4కార్మిక కోడ్‌లుగా మారుస్తుందన్నారు. హిందుత్వ ధోరణితో ప్రజలు,కార్మికుల మధ్య మతకల్లోలాలను రేకెత్తిస్తూ మతోన్మాదానికి పాల్పడుతూ దేశాన్ని సర్వనాశనం చేస్తుందన్నారు. ప్రశ్నించే వారిని అణచివేస్తూ దేశద్రోహం కేసులను బనాయిస్తుందన్నారు. కార్పొరేట్లకు లక్షల కోట్లు రుణమాఫీ చేస్తూ దేశాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టేస్తుందన్నారు. మొదటిసారి అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం నేనేం తక్కువ తిన్నానా అనేవిధంగా బిజెపి చేతిలో కీలుబొమ్మగా మారి ఎలా చెప్తే అలా నడుచుకుంటుందన్నారు. ప్రత్యేకహోదాపై పోరాటం చేస్తామని చెప్పి విభజన హామీలపై కేంద్రాన్ని గట్టిగా అడగలేకపోతుందన్నారు. ఎన్నికల ముందు కార్మికులకు సిపిఎస్ రద్దు,ఈఎస్ఐ,పిఎఫ్ వంటి సౌకర్యాలు కల్పిస్తామని చెప్పి ప్రశ్నించిన వారిపై దాడులు,అక్రమ కేసులు బనాయిస్తూ భయబ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. అనంతరం సిఐటియు నూతన మండల కమిటీ 16మందనిఇ ఎన్నుకోవడం జరిగింది. సిఐటియు మండల కన్వీనర్‌గా కెపి నారాయణ స్వామిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు షాకీర్, ఈశ్వర్‌గౌడ్ అనుబంధ సంఘాల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీగిరిలో సాంస్కృతిక కార్యక్రమాలు



**శ్రీశైలంప్రాజెక్టు,అక్టొబర్16,ప్రభాతవార్త :** శ్రీశైలదేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా) ఆదివారంనాడు పి.ధనలక్ష్మి మరియు వారి బృందం హైదరబాద్ వారిచే సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఆలయ దక్షిణ మాడవీదిలోని నిత్యకళారాధన వేదిక వద్ద సంప్రదాయ నృత్యప్రదర్శన కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో లింగాష్టకం,శివతాండవస్తోత్రం,కాలభైరవాష్టకం,మహదేవశంభోతదితర గీతాలకు స్తోత్రాలకు అరుణ,ఉమాదేవి,లక్ష్మియాదమ్మ తదితరులు నృత్యప్రదర్శన చేసారు.కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతి రోజు హరికథ,బుర్రకథ,సంప్రదాయ నృత్యం,వాయిద్య సంగీతం,భక్తిరంజిని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీసా ్వమిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్ని పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ ధర్మపథం కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

## సెలవుదినాల్లో తరగతులు నిర్వహిస్తున్న నారాయణ పాఠశాలను సీజ్ చేయాలి

**కర్నూలు విద్య, అక్టోబర్ 16, ప్రభాతవార్త:** ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ సెలవు దినాల్లో తరగతులు నిర్వహిస్తున్న నారాయణ, బాష్యం, చైతన్య విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్‌యు) జిల్లా ఉపాధ్యక్షులు రవితేజ నగర కార్యదర్శి రమణలు డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక పట్టణంలో నారాయణ పాఠశాలలు సెలవుదినం తరగతులను బాయ్‌కాట్ చేయడం జరిగింది.ఈసందర ్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ నిబందనలు తుంగలో తొక్కి, ధనమే ధ్యేయంగా నిర్వహిస్తున్న నారాయణ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఒకవైపు విద్యా అధికారులు సర్కులర్ జారీచేస్తునా ్న ఏమాత్రం పట్టించుకోకుండా బహిరంగంగా పాఠశాలలు నిర్వహిస్తున్నారన్నారు. విద్యార్థులపై వత్తిడికి గురిచేయడం వల్ల నష్టం జరిగే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో పిడిఎస్‌యు జిల్లా నాయకులు పురుశోత్తమ్, రవి, నరేష్, మల్లిఖార్జున తదితరులు పాల్గొన్నారు.

## పంట నమోదు వివరాల తనిఖీ



**వెల్దుర్తి,అక్టోబర్16,ప్రభాతవార్త :** మండలంలోని కలుగోట్ల,పుల్లగుమ్మి గ్రామాల్లో ఆదివారం పంట నమోదు వివరాలను తెలుసుకొని పంట పొలాలను మండల తహశీల్దార్ రాజేశ్వరి,మండల వ్యవసాయాధికారి అక్బర్‌బాషతో కలిసి సందర్శించి తనిఖీ చేశారు.రైతుభరోసా సిబ్బంది,విఆర్వో,సర్వేయర్ సంయుక్తంగా చేసిన పంట నమోదు వివరాలపై తహశీల్దార్ ఆరా తీశారు.పంట నమోదు చేసుకున్న ఏ ఒక్క రైతును వదలకుండా ఈకేవైసి చేయించాలని రైతు భరోసా సిబ్బందిని వారు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల విఆర్వోలు,ఆర్‌బికె సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాలికల చట్టాలను కాపాడుకుందాం..

**పత్తికొండ,అక్టోబరు 16,ప్రభాతవార్త :** బాల్య వివాహాల నిరోదం కోసం కైలాస్ సత్యార్థి ఫౌండేషన్ వారికి మద్దతుగా మన వంతుగా బాల్య వివాహాల నిరోధానికి చర్యలు చేపట్టాలని మండల్ లీగల్ సెల్ అథారిటీ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు మల్లిఖార్జున తెలిపారు. ఆదివారం ఈ సంధర్బంగా స్థానిక నాలుగు స్థంబాల మండపం వద్ద ఉన్న గాంధీ,పొట్టి శ్రీరాములు విగ్రహాలకు న్యాయవాదులు,ప్రజలతో కలిసి పూలదండలు వేసి,క్రోవత్తులు వెలిగి ంచి నివాళులరి ్పంచారు. వివాహ వయస్సు రాకముందే చిన్నతనంలోనే చిన్నారులకు వివాహాలు చేసి వారి భవిష్యతు ్త పాడు చేయరాదని,బంగారు బాల్యాన్ని కాపాడాలని ఈ సంధర్బంగా న్యాయవాదులు తెలియజేశారు. గ్రామీణ ప్రాంతాల్లో సైతం బాల్య వివాహాల నిరోధానికి ప్రతి ఒక్కరు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు గోపాల్ రెడ్డి,జటంగి రాజు,సూరజ్ నభి,ప్రసాద్ బాబు,మహేష్,నరసింహ,ఆచారి,హరి తదితరులు పాల్గొన్నారు.

# పర్వతాపురం ప్రభుత్వ పరిధిలోకి రాదా..?

**ఆదోని,అక్టోబరు 16,ప్రభాతవార్త :** ఆదోని మున్సిపాలిటీకి దేశంలోనే గణనీయమైన చరిత్ర ఉంది. నాడు పరిశ్రమలకు అభివృద్ధి.. నేడు అభివృద్ధికి నోచుకోలేక..ప్రజలు లబోదిబో.. దేశంలోనే ఆంధ్రప్రదేశ్ అగ్రగామి అని కల్లిబొల్లి మాటలు వైసీపి శ్రేణులు,నాయకులు, ప్రజాప్రతినిధులు బోలెడు మాటలు చెబుతూ పబ్బం గడపుతున్నారు. ఓట్ల సమయంలో కాళ్లకు మ్రొక్కుతూ అమ్మా,నాయనా,అన్నా అంటూ ఓట్లు వేసుకొని,గెలిచిన అనంతరం కన్నెత్తి చూడడంలేదు. గెలిచిన కౌన్సిలర్ ఎక్కడ నివసిస్తున్నాడో కూడా గ్రామ,పట్టణ ప్రజలకు తెలియదంటే వినడానికే అతిశయోక్తిగా ఉంది. వివరాల్లోకి వెళ్లితే ఆదోని మునిసిపాలిటి పరిధిలోని పర్వతాపురంలో సమస్యల కొలువు నెలకొన్నా అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకొనే నాధుడే కరువు అయ్యారని జనసేన ఇంచార్జి మల్లప్ప ముందు వాపోయారు. ఇటీవల గ్రామ ప్రజలు ముక్త కంఠంతో రాబోవు ఎన్నికలను బహిష్కరించడంతో ఆదివారం ఆ ఊరిలో మల్లప్ప పర్యటించి గ్రామ ప్రజలతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మల్లప్ప మాట్లాడుతూ కనీసం మహిళలకు బహిర్భూమి లేకపోవడం శోచనీయన్నారు. పొలాల్లోకి వెళ్లాలంటే పాముల బెడదతో ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని జీవిస్తున్నారన్నారు. నాలుగేళ్ల నుండి మరుగుదొడ్లు పూర్తి చేయలేదంటే ప్రభుత్వం ఎలా ఉందో ప్రజలు గమనించాలన్నారు. శ్మశానవాటికకు సరైన దారి లేదని,వంక కావడంతో పూడ్చిన శవాలు దారికి కొట్టుకు వచ్చి క్రుళ్లిన వాసన వచ్చి రోగాలతో సతమతమవుతున్నామని మహిళలు వాపోయ్యారు. వీధి స్దంబాల వైర్లకు కూడా గ్రామ ప్రజలు నిధులు చేకూర్చుకుని ఏర్పాట్లు చేసుకున్నామన్నారు. మునిసిపాలిటి పరిధిలో నున్న పర్వాతాపురంను సమస్యలను



పరిష్కరించడంలో ప్రభుత్వం విస్మరించిందా..లేక ప్రభుత్వ పరిధిలో లేదా.. అని మల్లప్ప ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో జన సైనికులు ప్రకాష్,రేణువర్మ,నెల్లిబండ రాజశేఖర్,కల్లుబావి వెంకటేశ్,మహేష్ యాదవ్, మహేంతేష్, శ్యామ్,పులిరాజు,ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

## డయేరియా లక్షణాలతో ఆసుపత్రిపాలవుతున్న ప్రజలు

**సిబెళగల్,అక్టోబర్16,ప్రభాతవార్త:**



సిబెళగల్ మండలంలోని పోలకల్ గ్రామంలో ఆదివారం పలువురు గ్రామస్తులు డయేరియా లక్షణాలతో బాధపడుతూ ఆసుపత్రిపాలవుతున్నారు. గ్రామంలో నెలకొన్న పారిశుధ్య లోపమే డయేరియాకు కారణమని గ్రామ ప్రజలు వాపోతున్నారు.ఇప్పటికే గ్రామంలోని చిన్నారులు, వృద్దులు వాంతులు,విరేచనాలతో ఆసుపత్రిపాలవుతున్నారని ప్రజలు వివరిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తాగునీరు మరియు పారిశుధ్య పనులను చేయించాలని ప్రభుత్వ యంత్రాంగం పట్టించుకోకపోవడం శోచనీయమని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేసున్నారు.వ్యాధి ప్రబలకుండా వైద్యసిబ్బంది మందులు,అధిక బెడ్‌లను ఏర్పాటుచేయాలని ప్రజలు కోరుతున్నారు.

## శ్రీమఠానికి 2 కేజీల వెండి విరాళం



**మంత్రాలయం,అక్టోబర్ 16,ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠానికి భక్తులు వెండిని విరాళంగా ఇచ్చినట్లు శ్రీమఠం మేనేజర్ ఎస్‌కె శ్రీనివాసరావు ఆదివారం విలేకరులకు తెలిపారు.వివరాల మేరకు తెలంగాణ రాష్ట్రం,గద్వాల పట్టణానికి చెందిన ఏ.నాగరాజు దంపతులు శ్రీమఠంలో నూతనంగా తయారు చేస్తున్న వెండి రథాన్ని నిర్మించడానికి ఈ వెండిని విరాళంగా అందించినట్లు పేర్కొన్నారు.అనంతరం మేనేజర్ దాతలకు శ్రీ రాఘవేంద్రస్వామి మొమెంటోను అందించి ఆశీర్వదించారు.

## అధిక వర్షాల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



**ఆస్పరి,అక్టోబరు 16,ప్రభాతవార్త :** గత వారం రోజుల నుండి కురుస్తున్న అధిక వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం పరిహారం ఇచ్చి ఆదుకోవాలని రైతుసంఘం మండల అధ్యక్ష,కార్యదర్శులు అంజినేయ,ఉరుకుందప్ప,సిపిఐ మండల కార్యదర్శి సమాయ కార్యదర్శి క్రిష్ణమూర్తిలు డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని ఆస్పరి,చొక్కనహళ్లిలోని పంటపొలాలను పరిశీలించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌లో వేసిన పంటలు అధిక వర్షాల వల్ల నష్టపోవడం జరిగిందన్నారు. ప్రధాన పంటలు పత్తి,ఉల్లి,వేరు శనగ,కంది,మొక్కజొన్న పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు. పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.30వేలు చొప్పున పరిహారం మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ పంటపొలాలను వ్యవసాయాధికారులు పరిశీలించి నివేదిక పంపించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు బ్రహ్మయ్య,రంగన్న,ఉసేని, గోపాల్, బజారి తదితరులున్నారు.

## గ్రంధాలయాలు విజ్ఞాన నిలయాలు

**- రూ.41 వేల విలువగల పుస్తకాలను గ్రంధాలయానికి వితరణ**




**నంద్యాల విద్య, అక్టోబర్ 16, ప్రభాతవార్త:** ప్రతి ఒక ఇంటి నుంచి ప్రతిఒక్కరు గ్రంధాలయాల పేరిట సెస్సును ప్రభుత్వం వసూలుచేస్తుందని అందవల్ల ప్రజలందరు గ్రంధాలయంలో లభించే విజ్ఞాన సంపదను ప్రజలను భాగస్వామ్యం చేసేందుకు ఈరౌండ్ టెబుల్ సమావేశం ఏర్పాటు చేసినట్లు గ్రంధాలయ అధికారి ఎస్ రాధాబాయి తెలిపారు. పట్టణంలోని గ్రంధాలయంలో గ్రంధాలయాల అభివృద్ధి ప్రజల భాగస్వామ్యం అనే అంశంపై రౌండ్‌టెబుల్ సమావేశాన్ని జిల్లా గ్రంధాలయ సంస్థ అధ్యక్షులు మద్దూరు సుబాష్‌చంద్రబోష్ అధ్యక్షతన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈగ్రంధాలయాలు విద్యార్థులకు, నిరుద్యోగులకు ఇందులో ఉన్న పుస్తకాలు ఎంతో ఉపయోగపడతాయని పోటీ పరీక్షలకు సంబందించిన పుస్టకాలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. దాతలు గ్రంధాలయానికి పుస్తకాల కొనుగోలుకు విరాళంగా ఇచ్చారు. ప్రముఖులు జయరాం రూ.10 వేలు, నాగపెద్దయ్య రూ.10 వేలు, పి రాజేష్ రూ.5 వేలు, పులికొండ భార్య భారతి రూ.16 వేలు విలువగల యూపిపిఎస్సి, ఎపీపీఎస్సి, ఎన్సిఆర్‌పీ, నీట్, ఎంసెట్, అగ్రికల్చర్, గ్రూప్ 1, 2, 3, 4 పరీక్షలకు సంబంధించిన మెటీరియల్ కొనుగోలుకు విరాళంగా ఇచ్చారు. గాడిచెర్ల హరి సర్వోత్తమరావ్ అబ్దుల్ కలాం జయంతి సందర్బంగా రౌండ్‌టెబుల్ కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించారు. ఈసందర్భంగా నూతనంగా 13 మంది గ్రంధాల సభ్యత్వంను రూ.100 చెల్లించి సభ్యత్వం తీసుకున్నారు. కార్యక్రమంలో వాల్మీకినాయకులు పరమటూరి శేఖర్, పులికొండ, భారతి, మహమ్మద్ రఫీతో పాటు పలువురు పాల్గొన్నారు.

## లక్ష్మినరసింహస్వామి రాజగోపురం నిర్మాణానికి విరాళం అందజేత



**కౌతాళం, అక్టోబర్16, ప్రభాతవార్త ;** మండలంలోని ఉరుకుంద ఈరన్నస్వామి (లక్ష్మినరసింహస్వామి) దేవస్థానం రాజగోపురం నిర్మాణానికి తిరుపతి వాస్తవ్యులు అయిన ఎన్.విజయ్‌కుమార్, ఎంజే రాఘప్రియలు రూ.45 వేలు, గోసంరక్షన కోసం రూ.10,116 విరాళాన్ని ఆదివారం అందజేశారు. దాతలకు దేవస్థాన ఆలయ అధికారులు, స్వామివారి దర్శణం కల్పించి ఆశీర్వాలు, స్వామివారి శేష వస్త్రాలు, లడ్డూ ప్రసాదాలు, బాండును అందించి పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామవారి రాజగోపురం, గోశాలకు విరాళం అందించాలని మొక్కుకోవడం జరిగిందన్నారు. ఇందులో భాగంగానే అందించామన్నారు. ముమ్మందు కూడా స్వామివారి ఆలయ అభివృద్ధికి తమవంతు సహాయ, సహకారాలు అందించేందుకు తాము ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని చెప్పారు. ఈ కార్యమ్రకంలో ఆలయసిబ్బంది శివన్నస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి గుమ్మనూరు జయరాం జన్మదిన వేడుకలు



**దేవనకొండ,అక్టోబరు 16,ప్రభాతవార్త :** రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం 54వ జన్మదిన వేడుకలు మండల కేంద్రమైన దేవనకొండలో స్థానిక గెస్ట్‌హౌస్ నందు ఘనంగా నిర్వహించారు. మంత్రి గుమ్మనూరు జయరాం జన్మదినం సందర్భంగా బాణసంచా పేల్చి కేక్‌ను కట్ చేసి వైసిపి నాయకులు,కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా దేవనకొండ మండలం జడ్‌పిటిసి రామకృష్ణ (కిట్టు),వైసిపి మండల కన్వీనర్ కప్పట్రాళ్ల మల్లికార్జున,వైసిపి నాయకులు ప్రేమ్‌నాథ్‌రెడ్డి,నీలి రాజశేఖర్,మదన్‌మోహన్‌రెడ్డి,నారాయణరెడ్డి,కందనాతి రంగన్న,ఎల్‌కె శ్రీనివాసులు,మద్దికెర అంజిలు మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో వరుసగా రెండోసారి ఎమ్మెల్యేగా గెలుపొంది, రెండవసారి రాష్ట్ర మంత్రి వర్గంలో జగన్ ఆశీస్సులతో కార్మిక శాఖ మంత్రిగా గుమ్మనూరు జయరాం ప్రజానీకానికి అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నాడని పేర్కొన్నారు. అలాగే తెర్నేకల్ గ్రామంలో మంత్రి జయరాం జన్మదినం సందర్భంగా ఎంపిపి లక్ష్మిదేవి భర్త లుముంబా,సర్పంచ్ అరుణ్‌కుమార్,ఎంపిటిసి నామాల శ్రీనివాసులు,వైకాపా నాయకులు ఈరన్న, రాఘవేంద్ర,పులినరేష్‌లు కేక్‌ను కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నరసింహయ్య స్వామి,కె వెంకటాపురం రామాంజనేయులు,యూసుఫ్‌భాష,మల్లీరెడ్డి,లక్ష్మి నారాయణ, తిక్కయ్య, నాయుడు,తిరుమలేష్,శ్రీనివాసులు,రాముడు,పెద్దన్న, చిన్నారెడ్డి,జనార్ధన్,ప్రకాష్, రాజశేఖర్, సుధాకర్‌రెడ్డి,రాజు,కౌలుట్ల,మద్దిలేటి, హరిశ్చంద్ర,గోకారి తదితరులు పాల్గొన్నారు.

## భారీవర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



**దేవనకొండ,అక్టోబరు 16,ప్రభాతవార్త :** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన మండల రైతాంగాన్ని ఆదుకోవాలని టిడిపి మండల కన్వీనర్ విజయభాస్కర్‌గౌడ్,టిడిపి నాయకులు ఉచ్చీరప్ప,రామారావు నాయుడు,మల్లయ్య,మల్లికార్జునగౌడ్,మలకన్నలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక కార్యాలయంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ భారీ వర్షాలకు పత్తి,మిరప,ఉల్లి,టమోటా,వేరుశనగ పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం అందించి ఆదుకోవాలన్నారు. వైసిపి ప్రభుత్వం పంటల ఇన్సూరెన్స్ మాత్రమే ఇస్తూ ఇన్‌పుట్ సబ్సీడీ ఇవ్వకుండ రైతులను మోసం చేస్తుందని ఆరోపించారు. నష్టపోయిన రైతులను ఆదుకోకపోతే రైతుల పక్షాన నిలబడి పరిహారం అందేంతవరకు పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బండ్లయ్య,నాగరాజుగౌడ్,మస్తాన్,సుభాన్,నాగేష్,చిన్న రాముడు,రాజగోపాల్ గౌడ్,సూరన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా నాయకుడు మంత్రి గుమ్మనూరు జయరాం



**ఆస్పరి,అక్టోబరు 16,ప్రభాతవార్త :** ప్రజల కోసం నిత్యం శ్రమిస్తున్న నాయకుడు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం అని ఆస్పరి సొసైటీ చైర్మన్ కట్టెల గోవర్ధన్,జడ్‌పిటిసి దొరబాబు,మాజీ మండల కన్వీనర్ రామాంజనేయులు,జిల్లా కెడిసిసి డైరెక్టర్ మూలింటి రాఘవేంద్రలు అన్నారు. ఆదివారం ఆయన జన్మదిన వేడుకల సందర్బంగా మండల కన్వీనర్ పెద్దయ్య ఆద్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గాన్ని అన్నివిధాలుగా అభివృద్ది పథంలో నడిపిస్తున్నారన్నారు. రాష్ట్రంలో కార్మిక శాఖ మంత్రిగా పనిచేస్తూ కార్మికుల అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. నియోజకవర్గాన్ని అభివృద్ది చేస్తూ ప్రజల ఆదరణను పొందుతూ మంచి ప్రజానాయకుడిగా ఉన్నందుకే రెండుసార్లు విజయం సాధించారన్నారు. రాబోవు ఎన్నికల్లో మంత్రి జయరాంను అధిక మెజార్టీతో గెలిపించి ముఖ్యమంత్రికి కానుకగా ఇస్తామన్నారు. ముమ్మందు మంత్రి జయరాం మరిన్ని పదవులు పొందాలన్నారు. ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని దేవున్ని ప్రార్థించారు. అనంతరం కేక్‌కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సిఈఓ అశోక్,వైసిపి కోకన్వీనర్ పురుషోత్తమ్‌రెడ్డి,మాజీ సొసైటీ చైర్మన్ కేశవరెడ్డి,చిన్నహోతూరు బసవరాజు,నాయుడు, మునిస్వామి,శ్రీరాములు, రాజశేఖర్‌నాయుడు,వీరేష్,బాలరాజు, అలీభాష,నరసప్ప, రంగన్న,తిప్పన్న,వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

## శస్త్రచికిత్సలో అనస్తిషియా వైద్యులది కీలక పాత్ర

**- రాష్ట్ర ఐఎంఎ అధ్యక్షులు**



**నంద్యాల హాస్పటల్, అక్టోబర్ 16, ప్రభాతవార్త:**
నేటి అధునిక యుగంలో వినూతన్న శస్త్రచికిత్సలకు అనస్తిషియా వైద్యం విప్లవాత్మక మార్పులకు నాందిపలికిందని రాష్ట్ర ఐఎంఎ ప్రసిడెంట్ ఎలెక్ట డా.రవికృష్ణ పేర్కొన్నారు. అక్టోబరు 16న ప్రపంచ అనస్తిషియా దినోత్సవం సందరబ్ంగా ఇండియన్ సొసైటి అఫ్ అనస్తిషియాలజిస్టు శాఖ అధ్వర్యంలో మధుమణి నర్సింగ్‌హోంలో ప్రతేయ్క అవగాహన తరగతులు నిర్వహించారు. శస్త్రచికిత్సల్లో అత్యవసర చికిత్సవార్డుల్లో అనస్తిషియా వైద్యుల పాత్ర గురించి చర్చించారు. రాష్ట్రశాఖ కార్యవర్గసభ్యులు డా.మధుసూధన్‌రెడ్డి, నంద్యాలశాఖ కారయ్దర్శి డా.నాగరాజురెడ్డి, ఉపాధ్యక్షులు డా.శేషఫణి, కోశాధికారి డా.మహబూబ్‌బాష, సంయుక్త కార్యదర్శి డా.నాగరాజులు పాల్గొని ప్రసంగించారు. క్లిష్టమైన శస్త్రచికిత్సలు మెదడు, గుండె, లివర్, కిడ్నిలకు అపరేషన్ చేయడానికి అనస్తిషియా రంగంలో వచ్చిన నూతన పరికరాలు రోగి స్థితిగతులను గమనించే పరికరాలు ఎంతో ఉపయోగకరంగ ఉన్నాయని పేర్కొన్నారు. ఈసందరబ్ంగా మత్తు వైద్యుల గురించి డా.రవికృష్ణ రాసిన కవితాగానం అందరిని అకట్టుకుంది. ఈసందర్బంగా అనస్తిషియా ప్రాముఖ్యతపై వైద్యులు కరపత్రాలను విడుదల చేశారు.

## నేటి నుండి మండలస్థాయి పోటీలు

**హొళగుంద,అక్టోబరు 16,ప్రభాతవార్త :**
మండల పరిధిలోని ఇంగళదహాలు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఈ నెల 17వ తేదీ (నేటి) నుండి 19వరకు అండర్-14,అండర్-17 స్కూల్ గేమ్స్ నిర్వహిస్తున్నట్లు వ్యాయామ ఉపాధ్యాయులు కెజి కిషోర్,సురేంద్రరెడ్డి,నరసింహులు తెలిపారు. ఆదివారం వారు మాట్లాడుతూ నేటి నుండి కబడ్డీ,ఖోఖో,త్రోబాల్,వాలీబాల్,బాల్ బ్యాడ్మింటన్, యోగా,బ్యాడ్మింటన్,టెన్నికాయిన్,అథ్లెటిక్స్ క్రీడాపోటీలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఆసక్తి గల 18సం॥లలోపు క్రీడాకారులు క్రీడాపోటీల్లో పాల్గొనాలన్నారు. అలాగే క్రీడాకారులకు మద్యాహ్నం భోజన కూడా సమకూరుస్తున్నామన్నారు.

## కత్తి గెలుపు ఉపాధ్యాయులకు ఎంతో మేలు

**: ఎస్టీయు భవన్‌లో ఎమ్మెల్సీ అన్‌లైన్ ఓటరుగా ఉచిత నమోదు**
**- ఎస్టీయు, యూటిఎఫ్ రాష్ట్ర నాయకులు**



**నంద్యాల హాస్పటల్, అక్టోబర్ 16, ప్రభాతవార్త:**
పశ్చిమ రాయలసీమ కడప, కర్నూలు, అనంతపురం ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పోటీచేయుచున్న కత్తి నరసింహారెడ్డి గెలుపుకోసం ఎస్టీయు, యూటిఎఫ్ సంఘాలు సంయుక్తంగా పోరాటం చేసి గెలుపుకు కృషిచేస్తున్నామని ఎస్టీయు రాష్ట్ర సహాధ్యక్షులు చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు గోపాలకృష్ణ, యూటిఎఫ్ నాయకులు వరప్రసాద్, ప్రసాద్, వెంకటేశ్వర్‌రెడ్డిలు పేర్కొన్నారు. శనివారం ఎస్టీయు భవన్‌లో అధ్యక్ష ప్రధాన కార్యదర్శి అజాంబేగ్, మౌలాలి అధ్యక్షతన ఉమ్మడి సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారుమాట్లాడుతూ గతంలో ఎమ్మెల్సీ ఓటర్లకు సంబంధించిన ఓటర్ల జాబితా తొలగించబడిందన్నారు. తిరిగి నూతన జాబితాను ఏర్పాటు చేసుకోవడానికి గ్రాడ్యుయేట్ అభ్యర్థులు ఫారం-18ని ఉపాధ్యాయ ఓటర్లు ఫారం-19ని కార్యాలయంలో అందజేసి ఓటరుగా నమోదుచేసుకోవాలని వారుకోరారు. 01-11-2022కు ముందు మొత్తం 6 సంవత్సరాల కాలంలో మూడు సంవత్సరాలు ఉపాధ్యాయులుగా ఉన్నతపాఠశాలల్లో, ఉన్నత విద్యాసంస్థల్లో పనిచేసియున్న వారు ఉపాద్యాయ ఓటర్లుగా అర్హులన్నారు. డిగ్రీ, డిప్లొమో చదివిన ప్రతిఒక్కరు గ్రాడ్యుయేట్ ఓటరుగా నమోదుచేసుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో నాగరాజు, సుబ్బయ్య,శ్రీనివాసరావు, ఎస్టీయురాష్ట్ర మాజీ నాయకుడు సుబ్బరాయుడు,నరసింహారావు, గాండ్ల నాగేంద్ర, ఎయిడెడ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి ఉపాధ్యాయులకు శిక్షణ - ఎంఇఓ సుభాన్

**పగిడ్యాల, అక్టోబరు 16, ప్రభాతవార్త :** పగిడ్యాల మండల ంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నతపాఠశాలలో 3,4,5 వతరగతులు బోధిస్తున్న తెలుగు, లెక్కల కు సంబంధించిన ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు స్థానిక మండల విద్యాధికారి కార్యాలయంలో 17వతేదీ నుంచి 20వతేదీ వరకు మొదటి విడత శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందనీ ఎంఇఓ సుభాన్ అదివారం తెలిపారు. ఈ సందర్భంగా ఎంఇఓ మాట్లాడుతూ రెండవ విడత 21వతేదీ నుంచి 26వతేదీ వరకు బోధన సరియైన స్థాయిలను అనుసరించి ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణా కార్యక్రమానికి సదరు ఉపాధ్యాయులు మొదటి విడతలో సగం మంది, రెండవ విడతలో సగం మంది హాజరుకావాలనీ ఎంఇఓ సుభాన్ కోరారు.

## ముఖ్యమంత్రి జగనన్నతోనే అభివృద్ధి, సంక్షేమ పథకాలు సాధ్యం

**- జడ్‌పిటిసి ఏరూరు శేఖర్**

**ఆలూరు,అక్టోబరు 16,ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్ర అభివృద్ధి,సంక్షేమ పథకాలు సాధ్యమని ఆలూరు జడ్‌పిటిసి ఏరూరు శేఖర్ అనా న్నరు. ఆదివారం పట్టణంలోని పోలీస్‌స్టేషన్ ఎదురుగా ఉన్న క్లబ్‌లో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం జన్మదిన వేడుకలను నాయకులు,కార్యకర్తలు, సర్పంచ్‌లు,ఎంపిటిసిల ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్‌కట్ చేసి కార్యకర్తలు,నాయకులకు తినిపించారు. ఈ సందర్బంగా జడ్‌పిటిసి మాట్లాడుతూ మంత్రి గుమ్మనూరు జయరాం ఆలూరు నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిషలు కృషి చేస్తున్నారన్నారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు పొందాలని ఆయన ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని ఆ దేవుడిని ప్రార్థించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు శ్రీధర్,పెట్రోల్‌బంకు కిషోర్,కురుకుంద సర్పంచ్ దేవిరెడ్డి,వైకాపా నాయకులు,కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



# మతోన్మాదం దేశప్రగతికి ఆటంకం.. ప్రజా వైద్యులు డాక్టర్ బ్రహ్మారెడ్డి..

**కర్నూలు క్రైమ్,అక్టోబర్16, ప్రభాతవార్త :** దేశ ప్రజల్ని మతం పేరుతో విభజించి దేశాన్ని చిన్నాభిన్నం చేస్తున్నారని మతోన్మాదం దేశప్రగతికి ఆటంకమని ప్రజా వైద్యులు డాక్టర్ బ్రహ్మారెడ్డి అన్నారు. ఆదివారం ఉదయం నగరంలోని లలిత కళాసమితిలో కవి చౌశా రచించిన రావణ కాష్టం కవిత్వ ఆవిష్కరణకు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.నంది అవార్డు గ్రహీత మహమ్మద్ మియా అధ్యక్షతన జరిగిన ఈ సభలో కవి వెంకటకృష్ణ పుస్తకాన్ని ఆవిష్కరించారు.సభలో బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ లౌకికత్వం ఈ దేశంలో కనుమరుగౌతున్నదని సామాన్య ప్రజలకు కూడా రక్షణ కరువౌతుందని ఏ తరహా ఉన్మాదాన్నైనా తిప్పికొట్టాల్సిన అవసర ముందన్నారు. పుస్తకాన్ని సమీక్షించిన ఇనాయతుల్లా మాట్లాడుతూ దేశంలో ఆరాచకశక్తులు రాజ్యమేలుతున్నాయన్న సతా ్యన్ని కవి చౌశా తన కవిత్వంలో ప్రతిబింబించారన్నారు.సమాజంలో జరిగిన ఘటనను ప్రతిఘటించి కవిత్వంలో ఆవేశాగ్ని జ్వాలలు రగిలించారన్నారు.ఆవిష్కర్త మాట్లాడుతూ రావణకష్టమంటే చెడు మండుతున్నాట్లని అనతికాలంలో చౌశా కవిత్వాన్ని రాస్తున్నారని ఇది తెలుగు కవిత్వానికి శుభపరిణామమన్నారు. మార్పుదిశగా సాగుతున్న ఈ కవిత్వం సాహిత్యలోకంలో నూతన ఒరవడిని సృష్టిస్తున్నదన్నారు. సమన్వయకర్తగా వ్యవహరించిన జంధ్యాల రఘుబాబు మాట్లాడుతూ చౌశా కవిత్వం ద్వారా దేశాముఖచిత్రాన్ని మార్చులని కోరుకుంటాడన్నారు.ఉస్మానియా కళాశాల తెలుగు శాఖాధిపతి మండి అన్వర్ హుస్సేన్ మాట్లాడుతూ కవిత్వం బిన్నమైన వస్తువులతో సాగుతుందని సామాను ్యలకు అండగా నిలుస్తుందని కవిత ్వంలో వైవిధ్యమైన భాష కోనసాగుతుందన్నారు.కవి కెంగార మోహన్ మాట్లాడుతూ దేశంలో జరిగే ప్రతి సమస్యను కవి తన కవిత్వంలో రాస్తున్నాడన్నారు.ప్రశ్నించే మేధావులను నిర్బంధించడం ఏ తరహా ప్రజాస్వామ్యమో అర్థం లేని స్థితి వర్తమానంలో ఉందన్నారు. సభలో గాయకులు యంపి బసవరాజు పెరికల ర ంగస్వామిలు అభ్యుదయగీతాలను పాడారు.ఈ కార్యక్రమంలో కవులు కల్యాణదుర్గం స్వర్ణలత ఆవుల చక్రపాణి యాదవ్ మారుతీ పౌరోహితం నాగేశ్వరాచారి పాణి సుల్తాన్ ఖాన్ సయ్యద్ జబీర్ అహ్మద్ కవితా వెంకటేశ్వర్లు గౌరెడ్డి హరిశ్చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# నేడే ముఖ్యమంత్రి రైతుభరోసా ప్రారంభం

**– పర్యటన వివరాలు**

**నంద్యాల, అక్టోబర్ 16, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి రెండవ విడత వైయస్ఆర్ రైతు భరోసా కార ్యక్రమాన్ని నంద్యాల జిల్లా ఆళ్లగడ్డలో ప్రారంభోత్స వానికి రానున్న సందర్భంగా ఆయన పర్యటన వివరాలు ఈవిధంగా ఉన్నాయి. ఉదయం 8.30 గంటలకు ఇంటినుంచి బయలుదేరి గన్నవరం ఎయిర్‌పోర్టు నుంచి 9 గంటలకు బయలుదేరి 9.50 గంటలకు ఓర్వకల్లు ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు. ఓర్వకల్లు ఎయిర్‌పోర్టు నుంచి 10.15 గంటలకు ఆళ్లగడ్డకు చేరుకుంటారు. 10.30 గంటలకు సభాస్థలి అయిన ఎద్దుల పాపమ్మ జూనియర్ కళాశాలకు చేరుకుంటారు. 10.45 నుంచి 10.55 వరకు ఫోటో ప్రదర్శనను ముఖ్యమంత్రి తిలకిస్తారు. 11.20 నుంచి 12.05 వరకు ముఖ్యమంత్రి ప్రసంగం ఉంటుంది. అనంతరం చెక్కుల డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమం చేపడతారు. తిరిగి 1 గంటకు ఓర్వకల్లు ఎయిర్‌పోర్టు గన్నవరంకు చేరుకుంటారు. 2.15 గంటలకు తాడేపల్లి ఇంటికి చేరుకుంటారని ముఖ్యమంత్రి అడిషనల్ పర్సనల్ సెక్రటరీ నాగేశ్వర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

# ముఖ్యమంత్రి రాకతో ఆర్టీసి బస్సుల మళ్లింపు

**నంద్యాల, అక్టోబర్ 16, ప్రభాతవార్త:**
నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ పట్టణానికి రానున్న సందర ్భంగా ఆర్టీసి బస్సుల రాకపోకలను మళ్లింపుకార్యక్రమం చేపట్టినట్లు జిల్లా ప్రజారవాణాధికారి పి శ్రీనివాసులు తెలిపారు. రైతు భరోసా రెండవ విడత కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు ఆళ్లగడ్డకు వస్తున్న ముఖ్యమంత్రి రాకసందర్భంగా విఐపిల తాకిడి అధిక రద్దీ ఏర్పడే అవకాశం ఉన్నందున ఆళ్లగడ్డ పట్టణం మీదుగా వెళ్లు అన్ని సర్వీసులను మళ్లించడమైంది. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఆళ్లగడ్డమీదుగా వెళ్లె కడప, కర్నూలు, చిత్తూరు, నంద్యాల వెళ్లె అన్ని సర్వీసులు బైపాస్‌మీదుగా వెళ్లాలని ఆయన తెలిపారు. ప్రయాణికులు, వాహనదారులు ఈవిషయాలను తెలుసుకొని బైపాస్‌మీదుగా వెళ్లాలని ప్రజలు ఇబ్బంది పడకూడదని ఆయన తెలిపారు.

# ముఖ్యమంత్రి రాకకోసం పోలీస్‌శాఖ ప్రత్యేక పర్యవేక్షణ..

## - 1552 మంది పోలీసులతో డేగకన్ను

**నంద్యాల, అక్టోబర్ 16, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి నేడు ఆళ్లగడ్డకు రెండవ విడత రైతు భరోసా కార్యక్రమ పంపిణికి వస్తున ్న సందర ్భంగా జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి అధ్వర ్యంలో పటిష్టమైన పోలీస్‌బందో బస్తు డేగకన్నుతో పర్యవేక్షణ సిబ్బందిని ఏర్పాటు చేశారు. ఆళ్లగడ్డలో అడుగడుగునా పోలీసులు పహారా కాస్తుండడం విశేషం. ఒకనాడు ఫ్యాక్షన్ గడ్డగా ఉన్న ఆళ్లగడ్డ నేడు శాంతిగడ్డగా మారడంతో కొంతవరకు ప్రశాంతత నెలకొంది. ముఖ్యమంత్రి రాకకోసం పోలీస్‌శాఖ తనిఖీలు అధికం చేశారు. సుమారు 1552 మంది పోలీస్ సిబ్బందితో ఆళ్లగడ్డ టౌన్‌లో బయటి ప్రాంతాల్లో పహారా కాస్తున్నారు. ముఖ్యమంత్రి భద్రత కోసం ప్రభుత్వం ప్రతే ్యక చర్యలు తీసుకున్నప్పటికి జిల్లా పోలీస్‌శాఖ చర్యలు చేపట్టింది. సిబ్బందిలో ఎఎస్పీ ఒకరు, డిఎస్పీ 8 మంది, సిఐలు 44 మంది, ఎస్ఐలు 158 మంది, ఎఎస్ఐలు, హెడ్‌కానిస్టేబుల్స్, కానిస్టే బుల్స్, హోంగార్డులు మహిళా కానిస్టేబుల్స్‌తో కలిసి 1552 మంది పహారా కాస్తున్నారు. ఏ చిన్న సంఘటన జరకుండా పోలీసులు ప్రతే ్యక చర్యలు చేపట్టడం విశేషం.



# బాల్య వివాహాలు చేయడం నేరం -జడ్జి



**నందికొట్కూరు, అక్టోబర్ 16,ప్రభాతవార్త:**
బాల్య వివాహాలు ఎవరు చేసిన అది నేరం అవుతుందని నందికొట్కూరు జూనియర్ సివిల్ జడ్జి తిరుమలరావు తెలిపారు. ఆదివారం సుప్రీం కోర్టు మరియు రాష్ట్ర సెల్ అథారటీ అమరావతి వారి ఆదేశాల మేరకు చైల్డ్ మ్యారేజ్ ఫ్రీ ఇండియా–సేఫ్ చైల్డ్ సేఫ్ ఇండియా కార్యక్రమంలో భాగంగా కోర్టు భవనం నుండి ర్యాలీ చేసి పటేల్ సెంటర్ వద్ద బాల్య వివాహాలు వద్దు చదువే ముద్దు అనే నినాదాలు చేశారు. ఈ సంధర్భంగా జూనియర్ సివిల్ జడ్జి తిరుమలరావు మాట్లాడుతు చిన్న వయస్సులోనే ఆడ పిల్లల వివాహం చేసి తమ భాధ్యత తీరిపోయిందని తల్లిదండ్రులు భావిస్తున్నారని అది చట్ట రిత్యా నేరమని, చిన్న వయస్సులో వివాహాలు చేయడం వలన అవగామాన లోపంతో రెండు కుటుంబాలలో సమస్యలు ఉత్పన్నమై విడిపోతున్నారని కోర్టుకు ఇలాంటి కేసులు అధికంగా వస్తున్నాయన్నారు. తల్లిదండ్రులు తమ భాధ్యతను గుర్తించుకొని ఆడపిల్లలను బాగా చదివించి యుక్త వయస్సు 18 ఏళ్ళు దాటిన తరువాత పెళ్ళిళ్ళు చేయాలని ఆయన సూచించారు. ఇంటిలో చదువుకున్న వారు అందరిలో బాల్య వివాహాల పట్ల అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో పట్టణ సి.ఐ.విజయబాస్కర్, న్యాయవాదులు స్వామిరెడ్డి, పాలూరి శ్రీనువాసులు, విజయ్‌కుమార్, శరభయ్య, వెంకటేశ్వర్లు, ఎస్పీ ఎన్.వి.రమణ, ఎ.ఎస్పి.సుబ్బారెడ్డి, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి, విద్యార్థినీలు, కోర్టు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్, ఎస్పీ కార్యాలయాల్లో స్పందనలు రద్దు

**నంద్యాల విద్య, అక్టోబర్ 16, ప్రభాతవార్త:**
జిల్లా కేంద్రం కలెక్టర్ కార్యాలయంలో నుంచి జిల్లా ఎస్పీ కార్యాలయంలో సోమవారం జరిగే స్పందన కార్యక్రమాన్ని రద్దుచేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆళ్లగడ్డకు రైతుభరోసా రెండవ విడత కార్యక్రమానికి హాజరవుతున్న సందర ్భంగా అధికారులందరు ఆ కార్యక్రమంలో పాల్గొడంతో స్పందన కార్యక్రమాన్ని రద్దుచేశామన్నారు. తిరిగి ఈనెల 24న యధావిధిగా స్పందన కార్యక్రమం నిర్వహిస్తామని అధికారులు తెలిపారు. గతవారంలో కూడ కొంతమంది దివ్యాంగులు సుదూర ప్రాంతాల నుంచి వచ్చి కలెక్టరు కార్యాలయం వద్ద పడిగాపులు కాసిన సంఘటనలు జరిగాయి. జిల్లాలోని మారుమూల ప్రాంతాల ప్రజలు కలెక్టరు, ఎస్పీ కార్యాలయాలకు స్పందన కోసం రాకూడదన్నారు. జిల్లాలోని డివిజన్, మండల, మున్సిపాలిటిల్లో నిర్వహించే స్పందన కార్యక్రమాలు యధావిధిగా జరుగుతాయని కలెక్టరు పేర్కొన్నారు.

# శాస్త్రోక్తంగా మల్లన్న పల్లకీ ఉత్సవం..



**శ్రీశైలంప్రాజెక్టు, అక్టోబర్16, ప్రభాతవార్త :**
లోక కల్యాణం కోసం ఆశ్వియుజ శుద్ద పౌర్ణమి మరియు ఆదివారం పురస్కరించుకోని దేవస్థానం రాత్రి శ్రీస్వామిఅమ్మవార్ల పల్లకీ ఉత్సవం కమనీయంగా సాగింది.ఈ పల్లకీ ఉత్స వం ప్రతి ఆదివారం,పౌర్ణమి మరియు మూల నక్షత్రం రోజులలో(సర్కారిసేవగా) జరిపించబడుతోంది.ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకసా ్వములు సేవా సంకల్పాన్ని పఠించారు.తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహగణపతి పూజ జరిపించబడింది.అనంతరం శ్రీస్వామిఅమ్మవార్ల ఉత ్సవమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు జరిపించబడ్డాయి.

# కర్నూలులో హైకోర్టు ఏర్పాటు చేయాలి



**కర్నూలు, అక్టోబరు 16, ప్రభాతవార్త :**
పరిపాలన మరియు అభివృద్ధి వికేంద్రీకరణ లక్ష్యాన్ని సాధించడానికి, ప్రభుత్వం మొదట ఏపీ హైకోర్టును అమరావతి నుండి కర్నూలుకు మార్చడానికి చర్యలు తీసుకోవాలి. సంస్థలు మరియు పరిపాలన వికేంద్రీకరణపై రౌండ్ టేబుల్ సమావేశంలో సీనియర్ న్యాయవాది రాయలసీమ న్యాయవాదుల జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ వై.జయరాజు రాష్ట్ర ప్రభుత్వం ఎలా ముందుకు వెళ్లాలో వివరించారు. అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసి తమ వైఖరిని లేదా అభిప్రాయాన్ని లిఖితపూర్వకంగా తెలియజేసి తీర్మానం చేయాలని, ఏపీ శాసనసభ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని, హైకోర్టును అమరావతి నుంచి కర్నూలుకు తరలించడాన్ని ఆమోదించే పాస్ ఏకగ్రీవ తీర్మానాన్ని ఏర్పాటు చేయాలని ఏపీ సీఎంను కోరారు. హైకోర్టు మరియు కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించడం ద్వారా ప్రభుత్వం అన్ని పరిపాలనా మరియు చట్టపరమైన చర్యలను ప్రారంభించాలి.

# లోక్‌అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి



**ఆదోనిటౌన్, అక్టోబర్16, ప్రభాతవార్త ;**
నవంబర్ 12వ తేదీన జరిగే జాతీయ లోక్‌అదాలత్‌ను కక్ష్యిదారులు సద్వినియోగం చేసుకోవాలని డీయస్పీ వినోద్‌కుమార్ సూచించారు. ఈ మేరకు ఆదివారం టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో ఆదివారం సీఐ శ్రీనివాసనాయక్ ఆధ్వర్యంలో జాతీయ లోక్‌అదాలత్ కార్యక్రమం గురించి కక్ష్యిదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీయస్పీ మాట్లాడుతూ రాజీయే రాజమార్గమని, కేసులను రాజీ మార్గంలోనే పరిష్కరించుకోవాలని సూచించారు. లోక్‌అదాలత్ ద్వారా ఎన్నో కేసులు పరిష్కారమవుతాయని చెప్పారు. రాజీ అయితే ఇద్దరూ గెలిచినట్లేనని, ఇందులో ఎలాంటి అపోహాలు పెట్టుకోవద్దని సూచించారు. కోర్టులు, స్టేషన్‌ల చుట్టూ తిరుగుతూ కక్ష్యిదారులు సమయాన్ని వృథా చేసుకోరాదని సూచించారు. ఫ్యామిలీ కేసులు, చెక్‌బౌన్స్, ఇతరత్రా కేసులపై జాతీయ లోక్‌అదాలత్‌లో ఇరువురి అంగీకారం మేరకు రాజీ కావొచ్చని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# సిఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

**- ఎంఎల్ఏ వై.బాలనాగిరెడ్డి**



**మంత్రాలయం,అక్టోబర్ 16,ప్రభాతవార్త:**
సిఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరంగా మారిందని వైసిపి జిల్లా అధ్యక్షులు,ఎంఎల్ఏ వై.బాలనాగిరెడ్డి అన్నారు.ఆదివారం తన స్వగ్రామమైన రాంపురంలో నియోజకవర్గానికి మంజూరైన సిఎ ం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్దిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎంఎల్ ఏ మాట్లాడుతూ ఏడు మంది లబ్దిదారులకు గాను రూ.2.12 లక్షలు మంజూరైనట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ భీంరెడ్డి,వెంకటరామిరెడ్డి తదితరులు ఉన్నారు.

# జోడో యాత్రను జయప్రదం చేయండి




**ఎమ్మిగనూరు. అక్టోబర్ 16 ప్రభాతవార్త:**
కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు రాహుల్ గాంధీ ఈనెల 20న పట్టణంలో జరిగే జోడో యాత్రను జయప్రదం చేయాలని ఎపిసిసి కార్యదర్శి జెడి శీలం, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జీ కె లక్ష్మీనారాయణరెడ్డి కోరారు. ఈసందర్భంగా విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈనెల 18న ఆలూరు నియోజకవర్గం చత్రగుడి మీదుగా యాత్ర మొదలై ఆదోని పట్టణానికి చేరుకుంటుదని 19న చాగి గ్రామం నుండి పాదయాత్ర ఉంటుందని 20న చెన్నాపురం క్రాస్ నుండి పాదయాత్ర మొదలై ఎమ్మిగనూరు పట్టణం లోని స్థానిక సోమప్ప సర్కిల్‌కు చేరుకోంటారని 21న మంత్రాలయం మీదుగా మాధవరం అక్కడి నుండి కర్ణాటక రాష్ట్రంలోకి ప్రవేశిస్తారని తెలిపారు. కావున్న కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున్న ఈకార్యక్రమంలో పాల్గోని విజయవంతము చేయాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో కోప్పల రాజు, గిడుగు రుద్రరాజు తదితరులు పాల్గోన్నారు.

# పవన్ కళ్యాణ్ జనవాణిని ఆపడం సిగ్గుచేటు



**కర్నూలు, అక్టోబరు 16, ప్రభాతవార్త :**
కర్నూల్‌జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చేపట్టిన జానవాణి కార్యక్రమం ను విశాఖపట్నం లో అడ్డుకోవడంపై ప్రభుత్వం సిగ్గుతో తలదించుకోవాలి అని జనసేన పార్టీ కర్నూలు జిల్లా నాయకులు పాణ్యం నియోజకవర్గం ఇంచార్జ్ చింతా సురేష్ బాబు ఆదివారం అన్నారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను మభ్య పెట్టేందుకే మూడు రాజధానులు అనే ఆట మొదలు పెట్టిందని పవన్ కళ్యాణ్ జనవాని కార్యక్రమం ఉత్తరాంధ్ర రాయలసీమ జిల్లా లోను నిర్వహించాలని కొన్ని నెలల క్రితమే శ్రీకారం చుట్టి ఆ మేరకు విశాఖపట్నంలో ఆదివారం నిర్వహించాలని నాయకులకు, సైనికులకు పవన్ పిలుపునిచ్చారని తెలిపారు. వైసీపీ అక్రమ భూ కబ్జాలను పవన్ కళ్యాణ్ ఎక్కడ బయట పెడతారనే భయంతోనూ , పవన్ కళ్యాణ్ ప్రజా ధారణను చూసి ఓర్వలేక ఇలా అక్రమ అరెస్టులు వైసీపీ ప్రేరేపిస్తుందని మండిపడ్డారు. పవన్ కి 41 ఏ నోటీసు ఇచ్చినంత మాత్రాన మేము భయపడి పోమని కానీ రాజ్యాంగానికి గౌరవమిచ్చి నిలబడిపోయామని అన్నారు. రాష్ట్రంలో అరాచక పాలన నడుస్తుందని ప్రజలు చరమగీతం పాడే రోజులు దగ్గర గా ఉన్నాయని సురేష్ హెచ్చరించారు.

# చదువుతోనే విజ్ఞానం అలవడుతుంది

**: మెజిస్ట్రేట్ శైలజా**



**ఆదోనిలీగల్, అక్టోబర్16, ప్రభాతవార్త ;** చదువుతోనే విజ్ఞానం అలవడుతుందని, ప్రతిఒక్కరు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ఏఎస్‌జే అసిస్టెంట్ సెషన్స్ జడ్జి శైలజా, ఫస్ట్ అడిషనల్ జేఎఫ్‌సీఎం కోర్టు మెజిస్ట్రేట్ శ్రీకాంత్, సెకండ్ అడిషనల్ జీఎఫ్‌సీఎం కోర్టు మెజిస్ట్రేట్ లక్ష్మి పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం ఆదోని పట్టణంలోని ఎస్సీ బాలికల వసతిగృహంలో మండల న్యాయసేవా అధికార సంస్థ న్యాయవిజ్ఞాన అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హాజరైన జడ్జిలు మాట్లాడుతూ బాల్యవివాహాల గురించి సమాజంలో జరిగే వివిధ కార్యకలాపాల గురించి, వాటికి సంబంధించిన విజ్ఞానాన్ని బాలికలకు తెలియజేయడం జరిగిందన్నారు. తాము చట్టానికి ఎలా బదులుగా ఉండాలని, చట్టం గురించిన వివరణలు తెలియజేశారు. వారిలో జ్ఞానాన్ని పెంపొదిస్తూ బాలికలకు చట్టాలపై అవగాహన కల్పించారు. చట్టం ముందు ఎవరూ అతిథులు కారని, చట్టానికి అందరూ లోబడి ఉండాలన్నారు. చట్టాలపై ప్రతిఒక్కరు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు శివకుమారస్వామి, లోకేష్‌కుమార్, త్రీటౌన్ సీఐ చంద్రబాబు, హాస్టల్ వారెడ్న్ భారతి, పోలీసుసిబ్బంది ఉన్నారు.

# కెసి వెంట వివాదం రేపుతున్న సైఫన్‌లు







**కోవెలకుంట్ల, అక్టోబరు 16,ప్రభాతవార్త**
రైతు కోసం నాడు ప్రపంచ బ్యాంకు నిదులతో కెసి ఏర్పాటు చేస్తే నేడు రైతుల్లో స్వార్థము అదికమై వివాదాలు రేపుతున్నా సంబందితశాఖ అదికారులు శోద్యము చేస్తున్నారు.వివారాల్లోకి వెళ్లితే శ్రీశైలం బ్యాలెన్సు రిజర్వాయరు అనుసందానముగా రైతుల కోసం ప్రభుత్వం వేల కోట్లు ఖర్చు చేసి కెసికెనాల్ నిర్మాణము చేపట్టింది. దీనితో కెసి వెంట రైతులు రెండు పర్యాయాలు పంటలు పండించుకుని అర్థికంగా నిలబడ్డారు. కెసి వెంట అక్కడక్కడ సైఫన్‌లను కూడ ఏర్పాటు చేశారు.వీటి ద్వారా కాలువలో నీరు అదికమైనప్పుడు దిగువ బాగానికి నీరు వెళ్లడానికి వీలుగా వాటిని ఏర్పాట్లు చేశారు అయితే ఇటీవల కెసి నీరు వాడకము మాని రైతులంతా మెట్ట పైరు సాగు చేయడము అలవాటు చేసుకోవడముతో వారి స్వార్థము అదికము అయింది.దీనితో వారి పొలాల వద్ద కెసి వెంట ఉన్న సైఫన్‌లను పూర్తిగా పూడ్చి వేయడము జరుగుతుంది. దీనితో అ సైఫన్ కింద బాగాన ఉన్న పొలాలోకి కెసి నీరు బారిగా పారుతుండము వందలాది ఎరకాలు కోతకు గురి అవుతున్నాయి. దీనితో రైతులు లబోదిమంటు అశాఖ అదికారులు తెలిపిన కూడా వారు పట్టించుకోవడము లేదు. ఒక్క రైతు చేస్తున్న పనికి ఎంతో మంది రైతుల విలువైన పొలాలు కోతకు గురి అవుతున్నాయి.అందులో బాగ ంగా దొర్నిపాడు మండలంలోని క్రిష్టిపాడులో రైతుల మద్య వివాదము చెలరేగు తుంది. ఒకరి నొకరు కట్టెతో కొట్టుకున్నారు.వివాదము దొర్నిపాడు పోలీసు స్టేషన్ వరకు కూడా వెళ్లింది.అయిన అరైతు కాలువ వెంట ఉన్న సైఫన్ పూడ్చిన చోట మాత్రము తొలగించ లేదు.ఈవిషయాలపై మైనరు ఇరిగేషన్ శాఖ అదికారుల దృష్టి వెల్లిన కూడ కనీసము చుట్టపు చూపుకైన కాలువ వెంట వచ్చిన దాకనాలు లేవు. కాలువ నిత్యము తనకీలు చేయాల్సిన లస్కర్లు కూడా అటు వైపు చూడటము మాని వేశారు. వీరంతా ఉన్నతాదికారుల ఇల్లలో సొంత పనులు చేయడానికి సరి పోతుందనే అరోపనలు ఉన్నాయి. రైతుల కోసం ఏర్పాట్లు చేసిన మైనరు ఇరిగేషన్ శాఖలో పని చేస్తు నెల నెలా లక్షలాది రూపాయాలు జీతాలు రూపములో డబ్బులు తీసుకుంటు కెసి కాలువ ఎలా ఉందో చూడటానికి రాక పోవడముతో రైతులు కాలువను కూడా త్రవ్వి దానిపైనే పంటలు సాగు చేస్తున్న పట్టించుకోవడము లేదు.దీనిపై జిల్లా కలెక్టరు అయిన చొరవ తీసుకుని కెసి అదికారులు ఇల్లలో పనులు చేస్తు లస్కర్లనైనా కాలువ వెంట పంపి పూడ్చిన సైఫన్‌లను తొలగించే విదంగా చర్యలు తీసకుని గ్రామాల్లో అన్నదమ్ములా మెలగాల్సిన రైతులను ఫ్యాక్షనిస్టులాగా మార్చుతున్న కెసి వెంట సైఫన్‌ల వివాదాలు తొలగించాలని రైతులు కోరుతున్నారు.